జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 29 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 82 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:42 PM. దిన ఆనందాది యోగము : కాలయోగము , ఫలితము: అవమానములు, పనికిరాని వాళ్ళ పరిచయాలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు

మిగతా1 2లో..

## రాజ్యసభకు కమలహాన్ ఖరారు!

నాలుగు సీట్లలో ఒకటి ఇచ్చేందుకు డిఎంకె ఓకే

చెన్నై,మే 28(ప్రజాజ్యోతి): మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎమ్) పార్టీ అధినేత , ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం

మిగతా 2లో..



# నిలదీయండి..

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్

- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15నెలల్లో 55వేల ఉద్యోగాల భర్తీ
- బీఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్



హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన

మిగతా 2 లో..

## కేసీఆర్‌తో మరోమారు హరీష్‌రావు భేటీ

### కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు



గజ్వేల్,మే28(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే

మిగతా 2 లో..

## జూన్ 2న రాజీవ్ యువవికాస

# కార్యక్రమం

### లబ్దిదారులకు మంజూరు లేఖలు అందించాలి

జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,మే 28(ప్రజాజ్యోతి): రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ,

మిగతా 2 లో..



# అశాస్త్రీయ ఆరోపణలు

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కేటీఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కెసిఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆరోపణలు



హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు

మిగతా 2 లో..

## పంటనష్టపోయిన రైతులకు ఊరట

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధులను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగంట్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.



# ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందా

## ప్రధాని నరేంద్ర మోదీ నివాళి

ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ నివాళి

ఘాట్ వద్ద పలువురు శ్రద్ధాంజలి



న్యూఢిల్లీ,మే28(ప్రజాజ్యోతి): ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు.. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటున్నారని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్‌లు నివాళి అర్పించారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ప్రముఖుల రాక సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు– చేశారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి రామకృష్ణ, సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరి నివాళి అర్పించారు. నందమూరి అభిమానులు, తెదేపా నేతలు అక్కడికి తరలివచ్చారు. తండ్రికి నివాళి సందర్భంగా తనయుడు రామకృష్ణ ఉద్వేగానికి లోనయ్యారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి పురస్కరించుకుని పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద మాజీ టిడిపి నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రపంచ ఖ్యాతి గడించిన ఏకైక తెలుగు బిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేలా కృషి చేస్తామన్నారు. రాజకీయాల్లో, సినిమాల్లో ఆయనకు తారాస్థాయిలో అభిమానులున్నారు. మరోవైపు ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన

మిగతా 2 లో..

## సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

### హర్యానాలో రాత్రికి బ్లాక్ అవుట్

న్యూఢిల్లీ,మే 28(ప్రజాజ్యోతి): సరిహద్దు రాష్ట్రాల్లో మరోమారు గురువారం మాక్ డ్రిల్స్ నిర్వహించబోతున్నారు. పాక్‌తో యుద్ధం ఆగినా.. రెండు దేశాల మధ్య పరిస్థితులు మాత్రం నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మాక్ డ్రిల్స్ మళ్లీ మొదలవ్వనున్నాయి. గురువారం పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లలో

మిగతా 2 లో..

## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

### బీజేపీ నేతలకు కిషన్‌రెడ్డి క్లాస్

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు- ప్రెస్ మీట్లు- పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు

మిగతా 2 లో..

## రైతులకు కేంద్రం

# శుభవార్త

### వరి తదితర పంటలకు మద్దతు ధరల పెంపు

వరిపై 69 రూపాయలు పెంచుతూ నిర్ణయం



న్యూఢిల్లీ,మే28(ప్రజాజ్యోతి): కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులకు శుభవార్త చెప్పింది. వరి మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌కు వరి మద్దతు ధరను 69 రూపాయలకు పెంచింది. తాజా పెంపుతో క్వింటా వరి మద్దతు ధర 2,369 రూపాయలకు చేరింది. కేంద్రం మద్దతు ధర కోసం 2.70 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. అంతేకాదు.. రైతులకు వడ్డీ రాయితీ కింద 15,642 కోట్ల రూపాయలు కేటాయించింది. పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా నిర్ణయం తీసుకుంది.ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025–26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10–11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్పీ భారీగా పెంచినట్లు– ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్పీ పెంపును కేంద్ర క్యాబినెట్

మిగతా 2 లో..

# సంపాదకీయం

## వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి !

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల ను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశువుల పెంపకంపైనా శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కాగలరు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందుగానుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. రైతులు చెమటోడ్చి పంటలు పండిస్తున్నా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయకంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానం లో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సకారాత్మక అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయ లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేథోమథనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందిం చింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా,యావద్దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్ధిలో సాధించిన మైలురాయిగా చూడాలి. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలి పోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతుభరోసా పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలను ఈదాల్సి వస్తోంది. అన్నింటికి మించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కక పోవడం, సకాలంలో కొనుగోళ్లు చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది.

ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోళ్ల వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండని కూడా సూచించారు. ఒక్క నిముషం వృథా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టాలి. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. అప్పుడే కొన్ని సమస్యలయినా తీరుతాయి. రైతులకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం, కూలీల సమస్యను అధిగమించడం కూడా ముఖ్యం.

# రైతులకు కేంద్రం శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు- కేటాయిస్తున్నట్లు- తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లతో పాటు- అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్‌- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది. వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)ను కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, (గ్రేడ్- ఏ)కు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328; సజ్జలు రూ.150; రాగులు రూ.596; మొక్కజొన్న రూ.175; కందిపప్పు రూ.450; పెసర రూ.86; మినుములు రూ.400; వేరుశెనగ రూ.480; పొద్దుతిరుగుడు రూ.441; సోయాబీన్ రూ.436; కుసుమలు రూ.579; వలిశలు (గడ్డినువ్వులు) రూ.820; పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.



## కేసీఆర్‌తో మరోమారు హరీష్‌రావు భేటీ

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం.విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు-, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# అశాస్త్రీయ ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

నిర్ధారించకుండా ఎన్డీఎస్ఏ ఇంత రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు- లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు- కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

# నిలదీయండి..

మొదటిపేజీ తరువాయి..

15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణంగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోఠిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు.. మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలన్నారు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మేము చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. వాళ్లెక్కడ ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మాకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో దుర్గుణాలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో దుర్గుణాలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎం ఆసక్తిగా తిలకించారు.



## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

మొదటిపేజీ తరువాయి..



తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు- పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు- అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హుందాగా ప్రవర్తించాలని సూచించారు.బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీసును ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా.. ఇష్టం వచ్చినట్లు- ప్రెస్‌మీట్లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాం-గ్ వార్నింగ్ ఇచ్చారు.

# ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందా

మొదటిపేజీ తరువాయి..

అభిమానులు, తెదేపా కార్యకర్తలు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ అంటే ఓ ప్రభంజనం అని.. ఆయనో సంచలనం అని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో తెలుగు వారి సత్తా చాటిన రాజకీయ యోధుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత కాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచిపోతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.



## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

మొదటిపేజీ తరువాయి..

తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965, జులై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

# రాజ్యసభకు కమలహాసన్ ఖరారు!

మొదటిపేజీ తరువాయి..

ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డీఎంకేఎంఎన్ఎం ఖరారు చేశాయి. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం.షణ్ముగమ్, ఎన్. చంద్రశేగరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి. విల్సన్, వైగో ఎగువసభ పదవీ కాలం జులై 25తో ముగిసింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.దాంతో నాలుగు స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే , కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రం లోని 39 లోక్‌సభ స్థానాలు , పుదుచ్చేరి లోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువ సభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వం లోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించు కోవాలని భావిస్తే అది బీజేపీ, పీఎంకే ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. బీజేపీ ప్రస్తుతం అన్నాడీఎంకే పక్షానే ఉంది. తప్పకుండా ఇరు పార్టీలు సహకరించుకునే అవకాశం ఉంది.

## సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

మొదటిపేజీ తరువాయి..

అధికారులు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హర్యానా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ' ఆపరేషన్ షీల్డ్' పేరిట మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మాక్ డ్రిల్ మొదలవుతుంది. మొత్తం 22 జిల్లాల్లో అధికారులు మాక్ డ్రిల్స్ నిర్వహించ నున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులకు సిద్ధంగా ఉండటం కోసం ఈ మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. హర్యానాలోని కీలక ప్రాంతాల్లో రాత్రి 8 గంటల సమయంలో 15 నిమిషాల పాటు- బ్లాక్ అవుట్ ఉండనుంది. విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో నిలిపివేయనున్నారు. అయితే, హాస్పిటల్స్, ఫైర్ స్టేషన్స్, పోలీస్ స్టేషన్స్‌కు ఇందులో మినహాయింపు ఉంది.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులకు, వారికి సాయం చేస్తున్న పాకిస్తాన్‌కు సరైన విధంగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సిద్ధమైంది. భారత ప్రజలకు యుద్ధం జరగొచ్చంటూ హింట్ ఇచ్చేసింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించింది. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల ఏరివేత మొదలెట్టింది. మే 7న తెల్లవారుజామున పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై ఎయిర్‌స్ట్రైక్స్ దాడులు చేసింది. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. ఉగ్రవాదుల్ని చంపటంతో పాకిస్తాన్ తట్టు-కోలేకపోయింది. యుద్ధానికి కాలు దువ్వింది. 3 రోజుల పాటు- యుద్ధం జరిగింది. రెండు దేశాల మధ్య జరిగిన ఈ యుద్ధంలో పాక్ దారుణంగా దెబ్బతింది. చివరకు కాళ్ల బేరానికి వచ్చింది.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia

టెండరు ప్రకటన నం

NED/E-04/2025-26 dt. 27.05.2025

క్రింది ఇ-టెండర్లు www.ireps.gov.in పై ఆహ్వానించబడినవి

టెండర్ నంబర్: NED/E-04/2025-26 పని పేరు: నాందేడ్ డివిజన్‌లోని మధ్యస్థ మరియు ప్రధాన స్టేషన్లలో ప్లాట్‌ఫామ్‌లపై పార్కింగ్ సోలార్ల ఏర్పాటు. సుమారు ఖర్చు: రూ.1,16,18,866/- బిడ్ సెక్యూరిటీ: రూ. 2,08,100/- అప్‌లోడ్ చెల్లుబాటు: 60 రోజులు పూర్తయ్యే వ్యవధి: 9 నెలలు బిడ్లింగ్ స్థలం: www.ireps.gov.in నాందేడ్ డివిజన్ ఆఫ్లైన్ టెండర్ ముగింపు తేదీ మరియు సమయం: 17.06.2025 న 15.00 గంటలు.

టెండర్ డాక్యుమెంట్ కోసం, అర్హత ప్రమాణాలు, ప్రత్యేక షరతులు మొదలైన వాటి వివరాల కోసం పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించండి.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), నాందేడ్

A0759

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్

www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

# కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న నాయకుడే అధినేత

**బెల్లంపల్లి, మే 28(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కాసిపేట్ మండలం ఒరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు సమీపిస్తుండడంతో సాధారణంగా కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించే నాయకుల మధ్య పోటీ నెలకొంది. అయితే ఈసారి కాంగ్రెస్ తరుపున గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ కి వ్యతిరేకంగా పనిచేసిన ఒక బడా లీడర్ ను యూనియన్ ఎన్నికల్లో నిలబెడతారని ప్రచారం జోరుగా సాగుతుండడంతో స్థానిక కాంగ్రెస్ నాయకుల్లో అదేవిధంగా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల్లో సైతం ఆందోళన నెలకొంది..

**నియంత పోకడలతో ప్రజలను ఇబ్బంది పెట్టిన నాయకుడు :** తొందరలోనే యూనియన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆ నియంత నాయకుడు కొంతమంది స్వార్థ పరులను పక్కన చేర్చుకొని టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు మొదలు పెట్టారు. స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి హామీ ఇవ్వకుండానే నాకే యూనియన్ ఎన్నికల్లో టికెట్ కేటాయించారంటు ప్రచారం చేసుకోవడం కూడా మొదలు పెట్టినట్లు మండలంలో చర్చించుకుంటున్నారు.

**అతనికి టికెట్ ఇస్తే సహకరించేది లేదంటున్న స్థానిక నాయకులు :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10ఏళ్ళు పదవులు అనుభవించి గత ప్రభుత్వ అన్యాయాలు అక్రమాలపై ప్రశ్నించిన స్థానిక కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురిచేసిన వ్యక్తికి టికెట్ కట్టబెట్టేది లేదంటూ స్థానిక నాయకులు అంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో దొర పోకడ ప్రదర్శిస్తూ, నియంతల ప్రవర్తించి అటు ప్రజలను, ఇటు కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తికి టికెట్ ఇవ్వాలని చూస్తే మన ఓటమిని మనమే తెచ్చుకున్నట్లు అవుతుందని పలువురు స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు. అలాంటి వ్యక్తికి టికెట్ ఇచ్చి తమను ఇబ్బందులకు గురి చేయవద్దని కార్మికులు సైతం ఆవేదన వ్యక్తం చేయడం గమనారం. కార్మికుల హక్కుల కోసం, కంపెనీ అభివృద్ధి కోసం ఆలోచించే వ్యక్తికి టికెట్ కేటాయించాలని వారు కోరుతున్నట్లు సమాచారం. అటు రాష్ట్రంలో, ఇటు మండలంలో దొరల పాలన, నియంత పోకడలు భరించలేకనే బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ నాయకులను, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బొందపెడితే ప్రజలే దూరం పెట్టిన దొరలను, నియంతలకు మళ్ళీ టికెట్ ఇచ్చి తమ గొంతులపై కత్తి పెట్టొద్దంటు నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

**పార్టీ కోసం కష్టపడ్డ వారికే టికెట్ ఇవ్వాలి :** గత 10ఏళ్లుగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన తట్టుకొని స్థానిక ఎమ్మెల్యే గెలుపు కోసం అహర్నిశలు పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి సిమెంట్ ఫ్యాక్టరీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో




టికెట్ కేటాయించాలని స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అలాంటి వ్యక్తికి టికెట్ ఇస్తే దగ్గరుండి గెలిపించుకుంటామని కార్మికులు సైతం ఇదే కోరుకున్నట్లు తెలిపారు. లేదని టికెట్ బీఆర్ఎస్ పార్టీ నుంచి మారి కాంగ్రెస్ లో చేరిన ఆ నియంతకు ఇస్తే పార్టీకి తీవ్ర నష్టం తప్పదని హెచ్చరిస్తున్నారు. జస్థానిక ఎమ్మెల్యే మొదటి నుంచి చెబుతున్నట్లుగా వేరే పార్టీల నుంచి వచ్చిన వ్యక్తులకు కాకుండా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన గెలుపుకు కృషి చేసిన వ్యక్తికి టికెట్ కేటాయించనున్నట్లుపార్టీ సీనియర్ నాయకులు తెలిపారు.

## ప్రజాజ్యోతి ప్రజల సమస్యలను ప్రచురించడంలో పేదల పెన్నిధి




**కొమురం భీం జిల్లా ప్రతినిధి మే 28 ప్రజాజ్యోతి :** ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక ప్రజల సమస్యలను ప్రచురించడంలో పేదల పెన్నిధని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం2005 జిల్లా జాయింట్ సెక్రెటరీ కె సురేష్ అన్నారు బుధవారం ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బైరగోని సతీష్ గౌడ్ అందజేసిన ప్రజాజ్యోతి దినపత్రికలో వచ్చినటువంటి వార్తలను వీక్షించారు సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక ప్రతిరోజూ ప్రజల సమస్యలను ప్రచురించడంలో ముందుంటుందని తెలిపారు పత్రిక ప్రతినిధులు అనునిత్యం ప్రజల సమస్యలను దిన పత్రికకు చేరవేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యలను మరింతగా తీర్చాలని పేర్కొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం







**బోథ్, మే 28 (ప్రజా జ్యోతి) :** పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలలో వంద శాతం ఫలితాలు సాధించినందుకు బుధవారం బోథ్ గురుకుల ప్రిన్సిపల్ జి సంగీత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాదులోని జగ్జీవన్ రామ్ భవన్ లో ప్రశంస పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వంద శాతం ఫలితాలు సాధించినందుకు గురుకుల పాఠశాల కు ప్రశంస పత్రంతో పాటుగా పాఠశాల అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలచెక్కును ముఖ్యమంత్రి అందించినట్లు పేర్కొన్నారు. అలాగే తనపై మరింతగా గురుతరా బాధ్యత పెరిగిందని తెలిపారు. ముఖ్యంగా గురుకుల పాఠశాల అభివృద్ధికి తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు తల్లిదండ్రుల ప్రోత్సాహం మద్దతు మరువలేనిదని చెప్పారు.

## జనహిత అన్నపూర్ణ 340వ సారి అన్నదాన కార్యక్రమం

### – కీ.శే. మారపల్లి రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం





**బెల్లంపల్లి, మే 28(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 340 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 340 వ సారి దాత కీ.శే.శ్రీ మారపల్లి రవీందర్ రెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి, కార్యవర్గ సభ్యులు పాతకాల కుమార్, నిచ్చకోల గురుస్వామి,వాలింటర్ రాచకొండ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ ఎం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథాల ఆధ్వర్యంలో

## తర్లపాడు సాగు భూముల్లో ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్న పేద రైతులు



**ఖానాపూర్ మే 28 (ప్రజా జ్యోతి) :** జిల్లావ్యాప్తంగా ఫారెస్ట్ అధికారులు సాగులో ఉన్న భూముల నుండి పేద రైతులను వెళ్ళగొట్టడం పేదలపై దౌర్జన్యం చేయడం కందకాల్ తవ్వడం గుంతలు తవ్వడం చేస్తున్న ఫారెస్ట్ అధికారులు వెంటనే వారి చర్యలు నిలిపివేయాలని సిపిఐ ఎం - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీల ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలంలోని పాతర్లపాడు లో బుధవారం జరిగిన సాగు భూముల్లో ఫారెస్ట్ అధికారుల కందకాలు తవడాన్ని నిరసించారు ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన కుమార్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్యలు మాట్లాడుతూ గత కొద్దిరోజుల నుండి ఫారెస్ట్ అధికారులు ఖానాపూర్ రేంజి కడం రేంజి, పెంబి రేంజి, ఉడుంపూర్ రేంజి, లా పరిధిలో ని అల్లంపల్లి, ఇటిక్యాల తర్లపాడు తదితరచోట్ల పేద రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం పేద రైతుల పట్ల ఆపాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం కట్టుబడి ఉండాలని సాగులో ఉన్న గిరిజనులకు, ఇతరులకు పట్టాలి ఇవ్వాలన్నారు గుంతలు తవ్వడం ఆపకపోతే నాలుగు రేంజల పరిధిలోని ప్రజలతో కలిసి డి.ఎఫ్.ఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఇద్దరు రైతు కుటుంబాల తో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దాకూర్ తిరుపతి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంభు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి డి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ నియోజకవర్గంలో పోడు భూములపై పోరు

### – అటవీ శాఖ ఆదివాసి దళితుల మధ్య పాత తర్లపాడులో “ఢీ”





**ఖానాపూర్ మే 28 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలో పోడు సాగు భూము లపై పోరు సాగుతోంది గత మూడు రోజులుగా ఖానాపూర్ పెంబి మండలంలోని బుధవారం పాతర్లపాడు మంగళవారం ఇటిక్యాల గ్రామాల్లో అటవీ అధికారులకు పోడు రైతుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది గత అనేక దశాబ్దాలుగా అడవి ప్రాంతంలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా ఆదివాసి గిరిజన దళిత రైతాంగానికి అటవీ శాఖ అధికారులతో భూమి మాది అంటే మాది అంటూ శాఖ పరంగా చెట్లు చెట్లు నాటుతామని గుంతలు తీయడం కోసం ప్రోక్లైన్ యంత్రాలను తీసుకురాగా వ్యవసాయానికి అడ్డువ స్తున్నారని రైతాంగం శాఖతో ఢీ అంటే డి అంటున్నాయి దీంతో యుద్ధ వాతావరణం ఈ గిరిజన నియోజకవర్గంలో ఏర్పడింది గత దివంగత ముఖ్యమంత్రులు స్వర్గీయ నందమూరి తారకరామారావు టిడిపి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాల్లో రైతులకు ఈ నియోజకవర్గంలో వందలాది ఎకరాలను అటవీ పరివాహక ప్రాంతాల గ్రామాల ఆదివాసి హరిజన గిరిజనులకు వ్యవసాయం చేసుకోవడానికి కేటాయించారు దీంతో సాగు చేసుకుంటున్న పోడు గ్రామాలపై పడి అటవి శాఖ అధికారులు అతి ఉత్సాహంతో వ్యవసాయం చేయరాదంటూ హద్దులు వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అయితే అనేక సంవత్సరాలుగా పోడు భూముల్లో పంటలు పండించుకుంటున్న తమకు ఈ సంవత్సరంలో అటవీ శాఖ వందలాదిమంది సిబ్బందిని తీసుకోవచ్చి బలవంతంగా భూముల్ని లాక్కోవడం సరికాదని అడవి బిడ్డలుగా భూమిని సాగు చేసుకుని హక్కు తమకు ఉందని రైతులు పైగా తమకు భూములు గత ముఖ్యమంత్రులు కేటాయించారని వ్యాఖ్యానిస్తుండగా, ప్రభుత్వపరంగా అనుమతి లేకుండా అటవీ శాఖ భూములను సాగు చేయరాదు అంటూ ఇది చట్ట రిత్య నేరమంటూ హద్దులు వేసుకుంటామని రైతులకు అవగాహన కల్పించడంలో మాట మాట పెరిగి వాక్వి వాదంతో పాటు తోపులాడుకునే సమస్యలు తలెత్తుతున్నాయి ఈ సమస్య పట్ల అటవీశాఖ జిల్లా అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజా ప్రతినిధులు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అటవీ శాఖ తీరు పై మండిపడుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఖానాపూర్ నియోజకవర్గంలో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి గిరిజన హరిజన అటవీ ప్రాంతాల గ్రామ ప్రజల సమస్యలు శాంతియుతంగా పరిష్కరించాల్సిన బాధ్యత మరచి అతి ఉత్సాహంతో గుంపులు గుంపులుగా వెళ్లి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు అటవీశాఖ గ్రామాల్లో పోడు వ్యవసాయంతో పాటు అభివృద్ధి పనులు రోడ్డు విద్యుత్తు కవ్వాల్ అభయారణ్యం టైగర్ జోన్ పేరా రాత్రిపూట వాహనాలను నిషేధించడం పట్ల తీవ్ర అభ్యంతరాన్ని ఆదివాసి పోరు బిడ్డ అధికార పార్టీ ఖానాపూర్ గిరిజన నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మండిపడుతున్నారు ఇటీవల హైదరాబాద్లో రాష్ట్రస్థాయి అటవీశాఖ అధికారులతో పాటు ఇన్చార్జి మంత్రి సీతక్క అటవీశాఖ మంత్రి కొండ సురేఖ సమక్షంలో జరిగిన సమావేశంలో సైతం అటవీశాఖ తీరుపై బహిరంగంగా మండిపడ్డారు అసలు అటవీని కాపాడేది ఆదివాసి అడవి బిడ్డలని అడవిలో నివసిస్తున్న జంతువుల పట్ల ఉన్న ప్రేమ మానవమాత్రులైన ఆదివాసులపై చూపడం లేదని ఆరోపించారు వారు నివసించడానికి అవకాశాలు కల్పించడంలో అటవీ శాఖ సంబంధిత అటవీ సిబ్బంది పూర్తిగా విఫలమైందని అన్నారు ఈ సమస్య మరింత జట్లం కాకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్య తీసుకొని ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి హరిజన గిరిజన ప్రజా నికానికి న్యాయం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జోపటేల్ కోరుతున్నారు.



# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే28, (ప్రజాజ్యోతి) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సారంగాపూర్, జామ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పి.ఎస్.సి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ధాన్యం తూకం, లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం ఉన్న హమాలీలతో పాటు ప్రతి కేంద్రంలో మరో 20 మంది అదనపు కూలీలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోలుపై ఎటువంటి అపోహలకు లోనుకావద్దని, రైతులందరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం జామ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ధాన్యపు తేమ శాతం, తూకం ప్రక్రియలను పరిశీలించారు.

మిల్లర్లు ధాన్యంలో కోత విధిస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదు రావడంతో, కలెక్టర్ మిల్లర్‌తో మాట్లాడి అటువంటి చర్యలు తగవని స్పష్టంచేశారు. ధాన్యంలో ఎటువంటి కోతలూ లేకుండా, తూకం వేసి, తక్షణమే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, జిల్లా మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ శ్రీదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ కొండ పేటలో పోలీస్ పెట్రోలింగ్

- నేరాల నియంత్రణకలు ‘కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం
- 61 మోటార్ సైకిల్ కారు ఆటో సీజ్
- అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి








**ఖానాపూర్ మే 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఆదేశాలతో అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి పర్యవేక్షణలో బుధవారం దస్తూరాబాద్ మండలం అకొండపేట గ్రామంలో తెల్లవారుజామున ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ ఆధ్వర్యంలో సర్కిల్ అధికారులు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి గ్రామం లో తనిఖీ లు నిర్వహించారు నేరాల నియంత్రణ కోసమే ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్టు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి అన్నారు ఇందులో తగిన ధ్రువ పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలను 1 ఆటో ఒక కారులను సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలతో నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీ గ్రామంలో ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన 8712 6595599కి సమాచారము ఇవ్వాలని, అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని సూచించారు. ప్రజలు పాత వాహనాలు కొనేటప్పుడు వారి డాక్యుమెంట్స్ పరిశీలించి అమ్మేవారి పేరుమీదే వాహనం ఉందా లేదా చూసుకోవాలి, మధ్యవర్తుల ద్వారా వాహనాలు కొంటే వెంటనే పాత ఓనర్ చేత కొన్నవారు వారిపేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు దొంగిలించిన వాహనాలు అమ్ముతున్నారని తెలిసిన యెడల వెంటనే వివరాలు వాహన వివరాలు దగ్గరలోని పోలీసులకు తెలపాలని అన్నారు. రైతులు విత్తనాలు గుర్తింపు పొందినగుర్తింపు పొందిన డీలర్ దుకాణాల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసే ముందు విత్తన ప్యాకెట్లపై సరైన లేబుల్, ఎక్స్పైరీ డేట్, తయారీ డేట్ ఉంటాయని అదేవిధంగా వ్యాపారి వద్ద నుండి బిల్లును తీసుకోవాల్సిందిగా సూచించారు. రైతులెవ్వరు. లూస్ విత్తనాలను కొనకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమానం ఉన్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి వివరాలు వెంటనే పోలీసు లకు తెలపాలన్నారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీలో స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్, దస్తూరాబాద్ ఎస్ఐ సాయి కుమార్, కడెం ఎస్ఐ కృష్ణ సాగర్పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడుగా అర్ధరాత్రి వేణునగర్ వెళ్లిన ఎంఎల్ఏ బొజ్జు పటేల్

**ఖానాపూర్ మే 28(ప్రజాజ్యోతి) :** సమస్య పెద్దదైన చిన్నదైనా ఆపత్కాలంలో లెక్కచేయకుండా ఆపద్బాంధవుడుగా అర్ధరాత్రి సైతం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వేణు నగర్ ను సందర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వివరాల్లోకి వెళితే ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ మండలం వేణునగర్ కాలనీలొ కురిసిన భారీ వర్షానికి జలమయం అయిందని తెలుసుకున్న సమాచారంతో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ హుటాహుటిన వేణునగర్ కాలనికి చేరుకొని స్థానికులతో కలసి పరిస్థితులను పరిశీలించారు డిప్యూటీ తహసీల్దార్ అమృత్ లాల్ సహాయక చర్యలు చేపట్టి అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగించాలని ఆదేశించారు. రెండు రోజుల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం తాండాలు కాలనీలోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ, అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

### ప్రజా పరిస్థితులపై ఆరా



### మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్

## త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):** మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు అయిన వాటిని త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత జాబితా పారదర్శకంగా ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పై చర్చిస్తూ రోడ్డు విస్తరణలో తొలగించాల్సిన ఇంటి నిర్మాణ యజమానులకు నోటీస్ లు జారీ చేసే నిర్మాణాలు తొలగించాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం అయినందున దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఫ్రై డే డ్రై డే, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవగాహన కొరకు గోడ పత్రికలు, కరదీపికలు ముద్రించి పంచాలని సూచించారు. తహసిల్దార్ ఎస్ .మురళి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రోజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుంది

– రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం ఉదయం శ్రీరంగాపూర్ మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. ఇప్పటివరకు ఇంకా వరి కోతలు ప్రారంభించని రైతులు వెంటనే కోతలు ప్రారంభించి వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని, వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని తెలియజేశారు. లారీల కొరత లేదని, తేమ శాతం 17 వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలిల కొరత లేకుండా చూసుకోవాలని ధాన్యం తరలింపు వేగంగా జరగాలని సూచించారు. ఒక్క శేరిపల్లి గ్రామానికి , ఒకేరోజు 10 లారీలు పెట్టడం జరిగిందని, అవసరమైతే ఇంకొన్ని లారీలు సమకూర్చుతామని రైతులకు భరోసా కల్పించారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి 15 రోజులు ముందుగా రావడం వల్ల రైతులు కొంత ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ వాతావరణ మార్పు కు అనుగుణంగా రైతులు సైతం పంట కోతలు త్వరగా ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసే వరకు వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి ఉంచాలని రైతులను సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

– వరిధాన్యానికి వెంటనే చెల్లింపులు జరగేలా చూడాలని

అధికారులను ఆదేశించిన కలెక్టర్ బియం సంతోష్



**ప్రజాజ్యోతి మే 28.(గద్వాల డివిజన్)** గద్వాల మండల పరిధిలోని గుర్రం గడ్డ ద్వీప గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ బుధవారం.పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, మిగిలి ఉన్న ధాన్యం 17 శాతం తేమ రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకు ఎప్పటికప్పుడు వేగవంతంగా మిల్లులకు తరలించాలని సూచించారు. వరి ధాన్యానికి త్వరితంగా చెల్లింపుల కోసం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తక్షణం పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం సేకరణ గతంతో పోల్చితే ఈ సంవత్సరం అధికంగా సేకరించడం జరిగిందని, ఇప్పటి వరకు 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 100 కోట్ల రూపాయలను 10వేల 500 మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తి చేసి, కొనుగోలు చేసిన 48 గంటలలోపు సంబంధిత రైతుల ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా 10 శాతం ధాన్యాన్ని మూడు రోజులలో తూకం చేసి వాహనాల ద్వారా మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. గత రబి సీజన్ లో 3 వేల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా, ఈసారి ఎన్నడు లేని విధంగా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. గతం కంటే 3 వేల శాతం వరి ధాన్యం అధికంగా సేకరించినట్లు వివరించారు. వర్షాలు కురుస్తున్నప్పటికిని రైతులకు ఇబ్బంది కలగకుండా జిల్లాలో వరి ధాన్యం సేకరణ పట్ల అధికారుల కృషిని కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, ఏపీ డి నరసింహులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన విత్తనాలు అందించేందుకు అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు, సీడ్ కంపెనీలు సమన్వయంతో పనిచేయాలి

– జిల్లా కలెక్టర్ బియం సంతోష్




**ప్రజాజ్యోతి మే 28.(గద్వాల డివిజన్)** గద్వాల జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో బుధవారం పత్తి విత్తన ఉత్పత్తిపై వ్యవసాయ శాఖ అధికారులు సీడ్ కంపెనీలు సీడ్ ఆర్గనైజర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి పంట నష్టం లేకుండా రైతులకు మంచి ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో పత్తి విత్తనాలే ప్రధాన ఆదాయ మార్గం కావడంతో సుమారు 30 వేల ఎకరాల్లో సాగు కొనసాగుతుండగా 35 వేల నుండి 40 వేల మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. అధికారులు సీడ్ ఆర్గనైజర్లు సీడ్ కంపెనీలు పరస్పరం సమన్వయంతో పనిచేసి రైతులకు మంచి దిగుబడి కలగడానికీ అందరికి లాభం చేకూరడానికీ కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ ఏడాది విత్తన ఉత్పత్తి సంబంధించి కంపెనీలు తమ కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని సూచించారు.గత సంవత్సరానికి చెందిన మొత్తం విత్తన ఉత్పత్తి వివరాలతో పాటు ఎంతమంది రైతుల విత్తనాలు జి ఓ టి పరీక్షలో ఉత్తీర్ణమయ్యిందో,ఎంత పరిమాణం విఫలమైందో వివరించే జాబితాను సమర్పించాలని స్పష్టంగా ఆదేశించారు.సీడ్ ఉత్పత్తి చేస్తున్న రైతులకు సీడ్ కంపెనీలు సాంకేతిక సహాయం అందించాలన్నారు. ఎండ భారీ వర్షాలు తెగుళ్ల వ్యాధులు వంటి కష్టకాల పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో కంపెనీలు క్రమం తప్పకుండా రైతులకు నిపుణుల సహకారంతో శిక్షణ ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పత్తి విత్తనాల సాగులో బాల కార్మికులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడదని,అలాంటి ఘటనలు ఎదురైతే కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జగ్గు నాయక్ జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ ఏ డి ఎ సంగీతలక్ష్మి, టెక్నికల్ ఏడీఏ రమేష్ మండల వ్యవసాయ శాఖ అధికారులు సీడ్ కంపెనీల ప్రతినిధులు సీడ్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ రహిత చైతన్య రహితంగా ఉన్న సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాపరెడ్డి

– తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి సర్కార్‌లో సురవరం ప్రతాపరెడ్డి దక్కిన గొప్ప గౌరవం

– సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి)** నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అణిచివేతలను ఎదిరించిన సాహసి రాజకీయ సాంఘిక సాంస్కృతిక పరంగా స్వేచ్ఛారహిత, చైతన్య రహితంగా ఉన్న సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాప రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా ఆయన వారి సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. సంఘసంస్కర్తగా, కవిగా, చిత్రకారుడుగా, రచయితగా, వ్యాసకర్తగా, పత్రికా సంపాదకుడిగా, పరిశోధకుడిగా, ఇలా తాను చేపట్టిన ప్రతి రంగంలోనూ తెలంగాణ ప్రజల బాధలను కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ నిజాం పాలకుల దాష్టికాలపై ముప్పట దాడి చేసిన గొప్ప ప్రజ్ఞశీలి సురవరం ప్రతాపరెడ్డి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయ ఉద్యమం, సంఘసంస్కరణోద్యమం, భాషా సహాహిత్యోద్యమం అనే మూడు మార్గాలను ఎంచుకొని వాటికోసం ఎన్ని అవరోధాలు ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మడమ తిప్పకుండా ముందుకెళ్లిన గొప్ప ధీరశాలి సురవరం ప్రతాపరెడ్డిని ఎమ్మెల్యే గుర్తుకు చేశారు. స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యమని తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన “గోల్కొండ కవుల సంచిక” గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథ రూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు. 1896 మే 28న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గద్వాల సంస్థానంలోని ఇటిక్యాల పాడులో నారాయణరెడ్డి రంగమ్మ దంపతులకు సురవరం జన్మించారని ఆయన తెలిపారు. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తికి నేటి తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో గొప్ప గౌరవం దక్కిందనీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి నామకరణం చేయడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే తెలిపారు.

# ధాన్యం తరలింపును వేగవంతం చెయ్యాలి

– ధాన్యం తరలింపులో అధికారులు కీలకంగా వ్యవహరించాలి – ధాన్యం తరలింపుకు లారీలను అధికంగా వినియోగించాలి

– అధికారుల సమీక్షలో కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్, 28 మే ప్రజా జ్యోతి** జిల్లాలో చివరి దశలో ఉన్న వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులు,కొనుగోలు నిర్వాహకులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ చాంబర్ లో బుధవారం రెవిన్యూ,పౌరసరఫరా, రవాణా శాఖల అధికారులు, మిల్లర్లు,లారీ అసోసియేషన్ సభ్యులతో అదనపు కలెక్టర్ పి.అమరేందర్ తో కలిసి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం ఎక్కడా కూడా తడవకుండా కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు, గోదాములకు తరలించేందుకు రవాణాకు అవసరమైన లారీలను అధిక సంఖ్య లో వినియోగించాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తరలింపు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించెరు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా కాపాడటం ముఖ్యమని,కొనుగోలు చేసిన వెంటనే లారీలకు ఎక్కించి తక్షణమే గోదాములకు తరలించాలని,యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులు, ఆందోళన పడకుండా అధికారులు అప్రమత్తంగా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలనేపథ్యంలో ప్రత్యేకంగా దృష్టి పెట్టి అవసరమైన లారీలను, హమాలీలను వినియోగించాలని పౌరసరఫరా, రెవిన్యూ,రవాణా అధికారులు, మిల్లర్లు, లారీల అసోసియేషన్ యజమానులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి

– ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి – అంగన్వాడి భవనాన్ని నాణ్యతతో పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్, మే 28 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన నమూనా మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తిమ్మాజీపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రెనుక తో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కగా అమలు చేయాలని, జూన్ రెండో తేదీ నాటికి ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇంటిని ప్రారంభించుకునేలా పనులు పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని మిగిలి ఉన్న గృహ నిర్మాణాన్ని తాపీ మేస్త్రీలు,కార్మికులు సకాలంలో పూర్తి చేసుకోవడానికి సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని,లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని,ఇసుకను ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గృహ నిర్మాణ యాప్‌లో పొందుపరిచే విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో నిర్మిస్తున్న నూతన అంగన్వాడీ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ సంగప్ప, ఎంపీడీవో, తాసిల్దార్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 28:** తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కవులే లేరనే నిందా వ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన గోల్కొండ కవుల సంచిక గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథ రూపం లోనే సమాధానం ఇచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని ఆయన చెప్పారు.తెలంగాణ రాజకీయ సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి అని అన్నారు.పత్రికా సంపాదకుడుగా రచయితగా పేరుగాంచిన క్రియాశీల ఉద్యమకారుడిగా బహుముఖాలుగా సాగిన ప్రతాప రెడ్డి ప్రతిభ కృషి అనన్యమైనవి అని ఆయన తెలిపారు. స్థానిక చరిత్రల స్థానిక ప్రజల కడగండ్ల సురవరం ప్రతాపరెడ్డి పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యం అని ఆయన తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు, ఉర్దూ.హిందీ. సంస్కృతం. ఫారసీ.ఆంగ్ల భాషలో నిష్ణాతులు అని ఆయన అన్నారు. గోల్కొండ పత్రిక దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక. ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందారని నిజాం నిరంకుశ పాలనలో తెలుగు వారిని అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు.వనపర్తి శాసనసభ్యులుగా ఎన్నికై పూర్తిగా తన జీవితాన్ని ప్రజా సేవ కోసం అంకితం చేశారని ఆయన తెలిపారు. వీరు సాహిత్యానికి చేసిన సేవలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ఇవ్వగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టి వారికి సముచిత స్థానం ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ .మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,సిజె బెనహార్. అవేజ్ .గంజి ఆంజనేయులు.ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తిరుమల వెంకటేష్, రవికిషన్ రెడ్డి, రామచంద్రయ్య, కృష్ణయ్య సంజీవ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి.తూము ఇంద్రసేనారెడ్డి. మల్లు నర్సింహ్మారెడ్డి. ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి. ప్రసాద్ ముదిరాజ్. గోపాల్ చర్ల శ్రీనివాసులు. తెలుగు గూడెం ఆంజనేయులు. మురళీధర్ గౌడ్. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**– ఆపదలో ఆపదమిత్ర వాలంటీర్లు సేవలు అందించాలి – జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 28, ప్రజాజ్యోతి :** ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో బాధ్యతతో తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండ శివారులోని దుర్గభాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఏదైనా విపత్తులు, ఆపద సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా కాపాడేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య, మత్స్య, అగ్నిమాపక శాఖలను భాగస్వామ్యం చేస్తూ ఆ శాఖల అధికారులు సీపీఆర్ చేయడం, అగ్ని ప్రమాదాల నుండి కాపాడడం, వరదలు సంభవించినప్పుడు ఎలా రెస్క్యూ చేస్తారనే వివరాలను తెలియజేస్తారని అన్నారు. వాలంటీర్లు తమ చుట్టుపక్కల సంభవించే విపత్తులు, అగ్ని ప్రమాదాల సమాచారం అధికారులకు అందజేయాలన్నారు. తమ చుట్టుపక్కల సంభవించే విపత్తుల భారీ నుండి కాపాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, ఇతర ఆపద సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా కాపాడేందుకు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లకు 12రోజుల పాటు ప్రకృతి విపత్తు, ఆపద సమయాలలో ఏవిధంగా కాపాడవచ్చనే వివరాలను శిక్షణ కార్యక్రమం లో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మెప్మా కోర్డినేటర్ రజిత రాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ, తదితరులతో పాటు ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

**– తడిసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీజేపీ నాయకులు**





**ఆత్మకూరు, మే 28 (ప్రజాజ్యోతి) :** తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట పి.ఎ.సి.ఎస్ పరిధిలోని పెంచికలపేట రైతు కొనుగోలు కేంద్రం లో రైతుల వరి ధాన్యాన్ని కాంటాలు వేసిన తర్వాత లారీలు పంపక రైతులు వడ్లతోని ఆరి గోస పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆత్మకూరు బిజెపి మండల కమిటీ అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి బృందం రైతుల బాధలను బీజేపీ రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే రైతుల తడిసిన వడ్లను కొనుగోలు చేయాలి.. అలాగే కాంటాలు వేసిన ఐదు రోజులు అయినా లారీలు పంపక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి మరియు రైతులకు అవసరమైనటువంటి గన్ని సంచులు బస్తాలు అందుబాటులో ఉంచాలి. రైతులు ఎమ్మెల్యే ఊరు పక్కన ఉన్నా గాని పట్టించుకోకపోవడం బాధాకరం ఎమ్మెల్యే బాధ్యత తీసుకొని నియోజకవర్గంలో ఉన్నటువంటి రైతు కొనుగోలు కేంద్రాలలో ఉన్న వడ్లను కొనాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తరుగు పేరుతో 40 కిలోలు పెట్టవలసిన సంచి 42 కిలోలు పెట్టుచున్నారు.

మళ్లీ రైస్ మిల్లర్ దగ్గర 5 కిలోలు తరుగు పేరుతో కోత పెడుతున్నారు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో ఈ తరుగు దందా జరుగుతున్నది ఇప్పటికైనా రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనాలని డిమాండ్ చేస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు పండించండి 500 బోనస్ ఇస్తామని చెప్పేసరికి రైతులు రాష్ట్ర ప్రభుత్వం మాటలను నమ్మి సన్న వడ్లు వేస్తే ఇప్పుడు రైస్ మిల్లర్లు నూక అవుతున్నాయని కొనడానికి కిరికిరి పెడుతున్నారని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చెప్పడం చాలా బాధాకరం ఇప్పటికైనా వర్షాకాలం సమీపిస్తున్నందువల్ల రెండు మూడు రోజులలో కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి ధాన్యాన్ని మొత్తం కాంటాలు వేసి పంపవలసిందిగా డిమాండ్ చేశారు.

రెండు మూడు రోజులలో కొనుగోలు జరగకపోతే రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, జిల్లా నాయకులు సముద్రాల రవి, ఎదులాపురం శ్రవణ్ కుమార్, భయ్యా పైడి, నాయినేని అమరేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, పూజారి రవీందర్, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, పీసాల సాంబయ్య, మోరె రాజేశ్వర రావు, అల్లే మహేందర్, బొల్లికొండ వెంకటేశ్వర్లు రాచర్ల నరేష్ పోగుల, యాదగిరి, యాద కుమార్, వేల్పుగొండ రవి, బత్తిని వీరస్వామి, వజ్ర రవికుమార్, లకిడె నాగరాజు, మాదిరెడ్డి సురేందర్, కుక్కమూడి కిరణ్, నకినబోయిన రమేష్, వాడికారి రాజు, నకాతి యుగంధర్, మంగ మల్లికార్జున్, గోనే రాజకుమార్, కనుగుల రామ్మోహన్, కోరె కుమారస్వామి కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలు చేసినవారికి పదవులు..

**– జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాష బోయిన సంతోష్**

**– సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఉట్కూరి ప్రణీత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక..**




**ఎల్కతుర్తి మే 28 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం నుండి విద్యార్థి ఉద్యమ నాయకులుగా రాణించి 26, 27 తేదీలలో సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలో భాష బోయిన సంతోష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, ఉట్కూరి ప్రణీత్ గౌడ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయం. గత కొన్ని సంవత్సరాలుగా ఎల్కతుర్తి మండలం నుండి విద్యార్థి ఉద్యమంలో ప్రయాణం మొదలుపెట్టి అనేక రకాల ఉద్యమాలు, పాఠశాల సమస్యలపై, హాస్టల్ సమస్యలపై స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదలపై ఎన్నో రకాల ఉద్యమాలు చేసి ఎన్నో కేసులు మీద వేసుకొని చివరికి జైలు జీవితం గడిపి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎనలేని కృషి చేస్తూ జిల్లా స్థాయిలో విద్యార్థి ఉద్యమంలో గుర్తింపు తెచ్చుకున్న ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామం ముద్దుబిడ్డ ప్రస్తుతం ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కామ్రేడ్ భాష బోయిన సంతోష్ సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనందున అదేవిధంగా ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ ముద్దుబిడ్డ ప్రస్తుతం ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉట్కూరు ప్రణీత్ గౌడ్ సిపిఐ హనుమకొండ జిల్లా సమితి సభ్యునిగా ఎన్నికైనందున ఇది మన ఎల్కతుర్తి మండలానికి గర్వకారణం అని వారు మరింత విద్యార్థి ఉద్యమంలో సిపిఐ పార్టీలో అంచలంచలుగా ఎదిగి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించాలని కోరుకుంటూ వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి





**పరకాల,మే 28, ప్రజా జ్యోతి :** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా వివాహం చేసుకున్న జంటలకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరంగా ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి ఇవ్వడం ఎంతో గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికుడ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, శ్రీ కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచ్ పర్నెం మల్లారెడ్డి, కోతపెల్లి రవి, చాడ తిరుపతి రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, ఏజీపీ లక్కం శంకర్, కాంగ్రెస్ నాయకులు ఎకు రవికుమార్, ఎండి షఫీ, గోవింద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**ఖానాపురం మే 28 (ప్రజాజ్యోతి) :** ఖానాపురం మండల కేంద్ర లోని, అశోక్ నగర్ గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల లో ప్రజలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ దివంగత నేత నందమూరి తారక రామారావు అసాధారణ జీవితం, దురదృష్ట కలిగిన నాయకత్వం, విశ్వవిఖ్యాత నట సార్వభౌమునిగా చలనచిత్ర సీమకు తెలుగు ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని అందించిన నాయకునిగా, వెండితెరపై అందాల రాముడుగా కొంటె కృష్ణుడిగా ఏడుకొండల వెంకటేశ్వర స్వామిగా పౌరాణికంలో ఏ పాత్ర అయినా ఆయనకే సొంతం. రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో సంచలనం సృష్టించారు. నందమూరి తారక రామారావు రాజకీయ జీవితంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. బడుగు బలహీన వర్గాలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పేద ప్రజలకు ఎన్నో పథకాలు అందించిన ఘనత ఆయనకే సొంతం, అని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ల బోయిన సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు కోదాటి దేవేందర్ రావు, ఉపాధ్యక్షులు రత్నాసాగర్ కార్యదర్శి నూకల వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టం నరసయ్య, వడ్లకొండ వెంకటేశ్వర్లు కోల వెంకటేశ్వర్లు, గుండ్ల లక్ష్మయ్య నాయిని కుమార్ భుక్యారాజు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మురళీనాయక్ కృషి పలితమే ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

**– సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మురళీనాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం**

**– ఎమ్మెల్యే కృషి ఫలితమే గూడూరు మండలానికి 200 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు.**

**– ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు.**



**గూడూరు,మే28(ప్రజాజ్యోతి) :** నియోజకవర్గ విద్యరంగా అభివృద్ధిలో ఇది ఒక కీలక పాత్ర అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్ చిత్ర పటాలకు మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న కాంగ్రెస్ నాయకులతో,కార్యకర్తలతో, కలసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిట్టె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక పాత్ర అని,పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారని, ఈ ప్రాజెక్టు మానుకోట నియోజకవర్గం గూడూరు మండలానికి రావడం మనకు ఎంతో గర్వంగా ఉందని,ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడానికి కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ,రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మురళీనాయక్ గూడూరు మండల ప్రజల పక్షనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, చంటి స్వామి,ఎండి రసూల్,వల్లెపు నాగరాజు, వాంకుడోత్ సోమన్న,శ్రీనివాస్. సయ్యద్,బుర్ర జోగులు,తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులపై వాలంటీర్లకు శిక్షణ తరగతులు

**పరకాల, 28, ప్రజా జ్యోతి :** పరకాల పురపాలక సంఘంలో బుధవారం రోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల సంస్థచే విపత్తు నిర్వహణలో భాగంగా పట్టణంలోని 80 మంది వాలెంటర్లకు ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడం గురించి వివిధ శాఖలకు చెందిన నిపుణులచే శిక్షణ తరగతుల కార్యక్రమం పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ విపత్తు సంస్థ ద్వారా వాలంటీర్లు శిక్షణ పొందడం గొప్ప అవకాశం అని, శిక్షణ పొందిన వాలంటీర్లు ఏమైనా విపత్తులు వస్తే వెంటనే ప్రజలకు అందుబాటులో ఉండి ఆదుకుంటారని అన్నారు.పరకాల మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ వైపరీత్యాలు ప్రకృతి పరంగా సహజంగా ఏర్పడినప్పుడు శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలను ప్రజల రక్షణ కోసం వినియోగించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భద్రయ్య, మెప్మా ఎడిఎంసి సతీష్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతసాగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**హసన్ పర్తి, మే-28(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం హసన్ పర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ల కోసం అనంతసాగర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అడహక్ కమిటీ నియమించడం జరిగింది. ఈ అడహక్ కమిటీ సభ్యులుగా బండ సాగర్ రెడ్డి, దొంతి సుధాకర్ రెడ్డి , రామంచ సంపత్, అంబాల రమేష్, గడ్డం విద్య సాగర్, బూరుగుపల్లి విజయ్ కుమార్,బైకని రవికుమార్, గడ్డం వెంకటేష్ లతో కూడిన 8 సభ్యులతో కమిటీని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ రాజిరెడ్డి రామంచ సుధాకర్, రామంచ ప్రభాకర్, రామంచ వినోద్, రామంచ బిక్షపతి, రామంచ కిషన్, మేడిపల్లి సురేష్, దూలం పవన్, తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే కొండంత దైవం శ్రీ పశుపతి నాథుడు..

**– మోకాళ్లపై ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించిన భక్తులు**



**ఎల్కతుర్తి మే 28 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ వల్భాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయం లో వైశాఖ మాస అమావాస్య రోజు స్వామి వారికి పంచామృత అభిషేక పూజలు చేసి మోకాళ్లపై ప్రదక్షిణలు చేసి వారి మొక్కను చెల్లించు కున్నారని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఎవరెవరు ఏమేమి మొక్కలు మొక్కుకుని స్వామివారికి మోకాళ్లపై ప్రదక్షిణలు చేసి మొక్కు చెల్లించుకోవడం ద్వారా స్వామివారు వారి కోర్కెలను తప్పక నెరవేస్తారని భక్తుల నమ్మకం అని అలాగే పూజ కార్యక్రమం లో పాల్గొన్న భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందించామని ఆలయ అర్చకులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అహిల్యా బాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 28, ప్రజా జ్యోతి :** పుణ్యశ్లోక దేవి అహిల్యా బాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం రోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి హనుమకొండ జిల్లా కార్యాలయంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు, అహిల్యా బాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాల జిల్లా కన్వీనర్ బెజ్జంకి పూర్ణచారి అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి కార్యశాలకి బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం హనుమకొండ జిల్లా కార్యాలయం నుండి మెయిన్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, జయంతి ఉత్సవాల కో కన్వీనర్ ఉషాదేవి, కేతిపల్లి సంపత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. రాంబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు వివిధ డివిజన్/మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో పార్టీని వీడని వారికి పదవులు ఇవ్వాలి

**– కాంగ్రెస్ మండల కార్యదర్శి మడుగుల సంపత్ కుమార్**



**భీమదేవరపల్లి మే 28 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన వారికి పార్టీ పదవులు ఇవ్వాలని ఈమధ్య పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇవ్వకూడదని కాంగ్రెస్ మండల కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ ఎదుగుదల గురించి అప్పుడు ఉన్న ప్రభుత్వ నిరంకుశ పాలనను ఎత్తిచూపుతూ నిరసన కార్యక్రమాలు తెలుపుతూ ధర్నాలు చేసినటువంటి కార్యకర్తలను పార్టీని పట్టుకొని అప్పుడున్న ప్రభుత్వాలు ఎన్నో ఒత్తిళ్లు చేసి పార్టీలు మారాలని మానసికంగా హింసించిన పార్టీని పట్టుకొని పార్టీ సిద్ధాంతంతో ముందుకుపోయిన కార్యకర్తలను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వారిని గుర్తించి వారికి ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించాల్సింది గా కాంగ్రెస్ భీమదేవరపల్లి మండల కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అలాగే ఏఐసీసీ ,పీసీసీ పిలుపుమేరకు ప్రభుత్వాన్ని ఎండగట్టే విషయంలో ప్రజల కోసం ఎప్పుడు ముందుండే నాయకత్వాన్ని నిర్మించే విధంగా తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనల ప్రకారం 2017 నుండి పనిచేసే కాంగ్రెస్ కార్యకర్తలకు ఉన్నత పదవులు రాబోయే స్థానిక సంస్థలలో పార్టీ టికెట్లను గాని కేటాయించాలని ఎందుకంటే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి నాయకత్వాన్ని బలపరిస్తే రాబోయే రోజులలో పార్టీని వెన్నుదన్నుగా ఉన్న కార్యకర్తను ఎప్పుడైనా పార్టీ గుర్తిస్తారని ప్రతి కార్యకర్త గ్రహిస్తాడని మంచి నిర్ణయాన్ని తీసుకున్నటువంటి అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఈ సందర్భంగా గుర్తు చేయడం జరుగుతుందన్నారు.

# విపత్తులపై వాలంటీర్లకు శిక్షణ తరగతులు







**పరకాల, 28, ప్రజా జ్యోతి :** పరకాల పురపాలక సంఘంలో బుధవారం రోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల సంస్థచే విపత్తు నిర్వహణలో భాగంగా పట్టణం లోని 80 మంది వాలెంటర్లకు ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడం గురించి వివిధ శాఖలకు చెందిన నిపుణులచే శిక్షణ తరగతుల కార్యక్రమం పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ విపత్తు సంస్థ ద్వారా వాలంటీర్లు శిక్షణ పొందడం గొప్ప అవకాశం అని, శిక్షణ పొందిన వాలంటీర్లు ఏమైనా విపత్తులు వస్తే వెంటనే ప్రజలకు అందుబాటులో ఉండి ఆదుకుంటారని అన్నారు.పరకాల మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ వైపరీత్యాలు ప్రకృతి పరంగా సహజంగా ఏర్పడినప్పుడు శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలను ప్రజల రక్షణ కోసం వినియోగించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భద్రయ్య, మెప్మా ఎడిఎంసి సతీష్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరన్న వ్యవసాయ భూములు కౌలుకు వేలం




**భీమదేవరపల్లి మే 28 ప్రజాజ్యోతి :** కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం భూములు నేడు కౌలుకు తీసుకునే ఉత్సాహవంతులు వేలంలో పాల్గొనగలరని కార్యనిర్వాణాధికారి పి. కిషన్ రావు తెలిపారు. దేవస్థానం పరిధిలోగల దేవాలయ భూములు వ్యవసాయం చేసుకునే రైతులకు కౌలుకు నిమిత్తం బహిరంగ వేళములు నిర్వహించబడుతున్నాయని వీటిలో దేవాలయం నిర్ణయించిన డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

## కరాటే తో ఆత్మ రక్షణ.. ధైర్య సాహసాలు అలవడుతాయి

**కరాటే లో రాణించి కోదాడకు పేరు తేవాలి**

**కరాటే లో రాణించేందుకు స్టూడెంట్ కోఫోఖాన్ కరాటే క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయం**

**ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం**

**కోదాడ కోఫో ఖాన్ కరాటే క్లబ్ సమ్మర్ క్యాంపుకు భారీ స్పందన**

కోదాడ టౌన్, మే 28 (ప్రజాజ్యోతి): కరాటే తో ఆత్మ రక్షణతో పాటు ధైర్యసహసాలు, క్రమశిక్షణ అలవాడతాయని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ భవన్ ఆవరణలో స్టూడెంట్ కోఫో ఖాన్ కరాటే క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో



గత నెల రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ముగింపులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేందుకు కరాటే దోహదపడుతుందన్నారు. కరాటే తో శారీరక దృఢత్వం మానసిక బలం పెరుగుతాయన్నారు. కోదాడ విద్యార్థులు కరాటే లో రాణించి పేరు తేవాలన్నారు. కోదాడ విద్యార్థులు కరాటే లో రాణించేందుకు కోఫో ఖాన్ కరాటే క్లబ్ నిర్వాహకులు మాధవి లత చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం సమ్మర్ క్యాంపు పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ లు అందజేసారు. ఈ కార్యక్రమంలో కోచ్ మాధవి లత, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## న్యాయవిద్యను తెలుగు మాధ్యమంలో అందుబాటులోకి తేవాలి

**లా సెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా అందించేందుకు మెటీరియల్ సిద్ధం**

**ఎల్.ఎస్.ఎఫ్.ఐ.రాష్ట్ర కో కన్వీనర్ రెముడాల క్రాంతి రణదీవే కుమార్**

మిర్యాలగూడ,మే 28, (ప్రజాజ్యోతి): న్యాయవిద్యను స్థానిక భాషలలో అందుబాటులోకి తీసుకురావాలని భారత న్యాయ విద్యార్థి సంఘం(ఎల్ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ రెముడాల క్రాంతి రణదీవే కుమార్ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలో ఆయన మాట్లాడుతూ కేరళ, తమిళనాడులో స్థానిక భాషలలో ఏ విధంగా అయితే న్యాయవిద్యను మలయాళం, తమిళం లో తీసుకొచ్చారో, అదేవిధంగా



తెలంగాణలో తెలుగు మధ్యమంలో తీసుకురావాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అలాగే లాసెట్ కోసం ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల కోసం ఆలిండియా లాయర్స్ యూనియన్ లు, ఏడు భారత న్యాయ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మోడల్ క్వశ్చన్ పేపర్, దానికి సంబంధించిన లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ తో కూడిన మెటీరియల్ తయారు చేసినట్లు తెలిపారు. మెటీరియల్, క్వశ్చన్ పేపర్ లు ఉచితంగా కావాలనుకునేవారు కింది నెంబర్ 7993778211 కు వాట్సప్ ద్వారా కానీ,ఫోన్ ద్వారా గాని సంప్రదించాలని కోరారు. వాట్సాప్ లో మెసేజ్ పెడితే ప్రశ్న పత్రాలు, మెటీరియల్ ఆన్ లైన్ ద్వారా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాబోయ్.. మాకొద్దీ రేడియేషన్..!

**సెల్ టవర్ ఏర్పాటును నిరసిస్తూ జంకుతండా గ్రామస్తుల నిరసన**

మిర్యాలగూడ,మే 28, ( ప్రజాజ్యోతి): ఇప్పటికీ తండా చుట్టూ అనేక పరిశ్రమలు వెలిశాయి.. వాటి కాలుష్యం దుమ్ము దూళితో అల్లాడుతున్నాం... ఇప్పుడు సెల్ టవర్ ఏర్పాటు చేస్తే రేడియేషన్ తో తమ



ఆరోగ్యాలు చెడిపోతాయంటూ మిర్యాలగూడ మండలంలోని జంకు తండ గ్రామస్తులు బుధవారం సెల్ టవర్ ఏర్పాటు నిర్మాణాన్ని అడ్డుకొని నిరసన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉమర్ అఖిల్ మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో జంకు తండ గ్రామానికి ఆనుకొని కొత్తగా ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సెల్ టవర్ నిర్మించేందుకుగాను అవసరమైన గుంత తవ్వరన్నారు. ఇప్పటికే గ్రామ శివారులో అనేక ఇండస్ట్రీలు ఉండటం వల్ల దుమ్ము, దూళి లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అనారోగ్యాలతో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు సెల్ టవర్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడరాదని కోరారు. సెల్ టవర్ నిర్మించడం వల్ల దీర్ఘ కాలిక క్యాన్సర్, తదితర వ్యాధులు సోకే అవకాశాలు లేకపోలేదన్నారు. గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సెల్ టవర్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఇబ్రహీం, నగేష్, ప్రసాద్, ఉస్మాన్, భాస్కర్, నిర్మల, మైసమ్మ, ఖయ్యుం, నజీర్, మదీనా, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

# సాంప్రదాయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కోటి 50 లక్షలు నిర్మించిన దుకాణ సముదాయాలు ప్రారంభం**

**నాట్లు వేసే లోపే రైతుల ఖాతాలో రైతు భరోసా వేస్తాం**

**దేశంలో అత్యధిక వరి పండించిన రాష్ట్రం తెలంగాణ: గుత్తా సుఖేందర్ రెడ్డి**

**అండర్ పాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము:ఎంపీ చామల**

**ఎనమిధి గ్రామాలను చిట్యాల మార్కెట్ యార్డులో కలపాలి: వేముల వీరేశం**

చిట్యాల మే 28(ప్రజా జ్యోతి): సాంప్రదాయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గ చూపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి వ్యవసాయ మార్కెట్ లో కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన దుకాణాల సముదాయాన్ని ప్రారంభించి అనంతరం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య,డైరెక్టర్ల ప్రమాణస్వీకారంలో పాల్గొని మంత్రి మాట్లాడుతూ రైతు వ్యవసాయ రంగంలో వడిదొడుకులను ఎదుర్కొని నిలదొక్కుకున్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుకు ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అన్నారు.ఈ సంవత్సరము 15 రోజుల ముందే వానలు రావడంతో దానికి తగ్గట్టుగా రైతులు ఎలాంటి పంటలు వేయాలను ప్రణాళిక నిర్ణయించుకోవాలని కోరారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని రైతులకు ఇప్పటికే 1150 కోట్ల





రూపాయలు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా రుణమాఫీ కింద 70 వేల కోట్ల రూపాయలు జమ చేస్తే ఒక తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి పంటకే రైతుల ఖాతాలో 28 వేల కోట్లను జమ చేసి రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. రైతు భరోసా రైతు భీమా ఎరువులు, విత్తనాలు సకాలంలో ఇచ్చినప్పుడే రైతు సక్రమంగా వ్యవసాయం చేయగలడు అని అన్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడి వచ్చే కొత్త పంటలను పండించాలని ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాంప్రదాయ పంటలవైపు మొగ్గ చూపాలని త్వరలో నల్గొండ జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. జాజి వక్క ఫామ్ ఆయిల్ వంటి పంటలను సాగు చేయాలని ఇతర కొత్త పంటల ఆవిష్కరణకు రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పంటలు బాగా పండాలంటే పురుగుల మందులు యూరియా వాడకం తగ్గించాలని అన్నారు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో ఉన్న ఎనిమిది గ్రామాలను చిట్యాల మార్కెట్ యార్డ్లోకి విలీనం చేయడం, నార్కట్పల్లి సబ్ మార్కెట్ యార్డ్లో మిగిలిపోయిన పనులను గోడౌన్ మంజూరు విషయంలో త్వరలో పూర్తి చేపిస్తాం అని అన్నారు. శాసనమండలి చైర్మన్ గుప్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా రైతు భీమా విద్యుత్ ఎరువులు విత్తనాల వంటివి సకాలంలో అందజేసినప్పుడు రైతు సరైన విధంగా పంటలు పండించగలుగుతాడని తెలిపారు. రోహిణి కార్తిలోనే వర్షాలు వచ్చినందున రైతులు ముందే నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని వారం పది రోజుల్లో రైతు భరోసా వస్తుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు మార్కెట్కు ఉన్న పేరు ప్రతిష్టలను కాపాడాల్సిన బాధ్యత గొప్ప మార్కెట్ కమిటీపై ఉందని తెలిపారు హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల వద్ద ఏర్పాటు చేస్తున్న బండ్ల విషయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ తో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి కి సూచించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రజాపాలన అందించే దిశగా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని మంత్రులు ప్రత్యేక పర్యవేక్షణలో పరిపాలన కొనసాగుతుందని జాతీయ రహదారిపై అండర్పాస్ నిర్మాణం విషయంపై జాతీయ రహదారి సంస్థకు ప్రతిపాదనను పంపిస్తామని తెలిపారు. నగరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ పరిధిలోకి వచ్చి 8 గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో ఉన్నాయని వాటిని చేయాలని నార్కట్పల్లి మార్కెట్ యార్డ్ లో మిగిలిపోయిన పనులు పూర్తి చేయలి గొడౌన్ నిర్మాణం చేయాలని వ్యవసాయం శాఖ మంత్రి కి విజ్ఞప్తి చేశారు.గుత్తా అమిత్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మంచి పేరు ఉందని దీనిని అలాగే కొనసాగించాలని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతుందని బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తదన అనంతరము వైద్యానికి శాఖ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన రూపొందించిన గోడ పత్రికను ఆశా వర్కర్లతో కలిసి మంత్రి ఆవిష్కరించారు.చిట్యాల నూతన వ్యవ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద,వైస్ చైర్మన్ ఐత రాజు యాదయ్య,డైరెక్టర్లు దారా యాదయ్య,కోనేటి యాదగిరి,రెముడాల యాదయ్య, దుబ్బాక అరుణవెంకటరెడ్డి,షేక్ కరీం సాయిబాబ,కొండ ఎల్లయ్య, తోడుసు వీరయ్య,లెంకలం విజయేందర్ రెడ్డి,బింగి కొండయ్య నీరుడు రాంరెడ్డి,బూరుగు కృష్ణయ్య,గజ్జల భాస్కర్ తోపాటు సభ్యులుగా జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్,ఆర్డిఓ అశోక్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్,తహసిల్దార్ కృష్ణా నాయక్,ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి,మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు,చిట్యాల వెలిమినేడు సింగల్ విండో చైర్మన్ లు చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్,ఏనుగు రఘుమారెడ్డి,వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్,గుడిపాటి లక్ష్మీ నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న,పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,కనకదుర్గ దేవాలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు,వనమా వెంకన్న, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, కొంపెల్లి వెంకట్ రెడ్డి,అంతటి నరసింహ, కాటం సత్తయ్య,ఎర్పుల పరమేష్,ఎద్దుల పూరి కృష్ణ,బెల్లి సత్తయ్య,మాజీ బురి రవీందర్ రెడ్డి,జనగాం రవీందర్,మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య,సాగర్ల నరేష్,దామనూరి పృథ్వి,కోసనం అశోక్,కళ్లెం నరసింహ,సల్ల రాజు, శ్రీకాంత్ చారి,తదితరులు పాల్గొన్నారు

## తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

నాంపల్లి, మే,28(ప్రజాజ్యోతి): ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.ఈ నెల 25 వ తేదీ ఆదివారం నాడు నల్లగొండలోని సన్ లైట్ తైక్వాండో అకాడమి, రవీంద్ర నగర్ నందు నిర్వహించిన నల్లగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో ఈ. దేవ వర్షిని రెండవ తరగతి, ఈ. దేవానంద్ రెండవ తరగతి, ఈ. దేవనివాస్ యూకేజీ ముగ్గురు విద్యార్థులు స్వర్ణ పతకాలను, ఈ.యశ్వంత్ రజత పతకము, ఈ.శ్యామల జ్యోతి కాంస్య పతకాలను సాధించారు. వీరిని బుధవారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో



పాల్గొని పతకాలను సాధించి పుట్టిన ఊరుకు , చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఎన్ఎస్పి ఉద్యోగులకు బేషరతుగా క్వార్టర్స్ ఇవ్వాలి

**- సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సయ్యద్**

మిర్యాలగూడ,మే 28, ( ప్రజాజ్యోతి ): ఎన్ఎస్పి కార్యాలయంలో పనిచేసే పదవీ విరమణ పొందిన వారందరినీ గుర్తించి బే షరతుగా క్వార్టర్స్ వారికి కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు , ఎండి సయ్యద్ లు కోరారు. బుధవారంమిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పీ క్యాంప్ 41 వ వార్డు శాఖ మహాసభ బంటు రాజేశ్వరి




అధ్యక్షతననిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక ప్రజా పోరాటాలు చేసి100వ,సంవత్సరంలో అడుగు పెట్టిందన్నారు. నాటి నుంచి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటుందని, అనునిత్యం సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలతో పోరాటాలు చేస్తూనే ఉన్నామన్నారు. పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులో అనేక క్వార్టర్స్ వృధాగా ఉన్నాయని, కొన్ని అన్యాక్రాంతమయ్యాయని ఈ నేపథ్యంలో వాటిని వినియోగములోకి తెచ్చి, రిటైర్డ్ ఉద్యోగులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, రేణుక, గోలి రమేష్, ఎస్కే జలీల్, లీల పద్మ, వెంకటేశ్వర్లు, గుంజ లక్ష్మి, సువర్ణ, ఇంకా విజయ, అనసూయ, రహీమ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అవినీతిపై సబ్ కలెక్టర్కు వినతి

మిర్యాలగూడ,మే 28, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మున్సిపాలిటీలో అవెన్యూ



ప్లాంటేషన్ పేరిట జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంస్థల జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ , మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం టూటౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో గ్రీన్ బడ్జెట్ కింద పట్టణంలోని బైపాస్ రోడ్డులో నందిపాడు బైపాస్ నుండి ఖలీల్ దాబా వరకు అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని సుమారు 70 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. అట్టి నిధులతో 90 రోజుల్లో ప్లాంటేషన్ ఏర్పాటు చేయాల్సినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదని గుర్తు చేశారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు రావడం మున్సిపల్ అధికారులు బదిలీ కావడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ఇప్పుడు మొక్కలు నాటకుండానే అవెన్యూ ప్లాంటేషన్ కింద మంజూరైన 70 లక్షల రూపాయలు నిధులను చెక్కు రూపంలో డ్రా చేశారని విమర్శించారు. ఈ విషయం సోషల్ మీడియా లో ప్రచారం జరుగుతుందని తెలిపారు.మున్సిపాలిటీలో గత పది సంవత్సరాలు గా అనేక అవినీతి జరిగిం దని, వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీలోని ఆయా విభాగాలలో జరుగుతున్న అవినీతిపై దృష్టి పెట్టి వాటిని ఆరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, అయూబ్, గోవర్ధనా ఎల్.మాధవ రెడ్డి, కోడిరెక్క మల్లయ్య, కృష్ణయ్య, చారి, పాపారావు, నాగేశ్వర్ రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్కు అంతరాయం

మునగాల మే 28 (ప్రజాజ్యోతి): మునగాల మండలం రేపాల సబ్స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని పీడర్లకు విద్యుత్



మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్కు అంతరాయం జరుగుతుందని కావున ప్రజలందరూ సహకరించాలని మునగాల మండల విద్యుత్ ఏఈ తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్**

**తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు**

కోదాడ టౌన్ ,మే 28 (ప్రజాజ్యోతి): తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహానీయుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తన పాలనలో ప్రజలకు సరికొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సమాజమే దేవాలయం ప్రజలే దేవులు అని చాటి చెప్పిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు గుళ్లపల్లి సురేష్. నల్లగొండ పార్లమెంటు పార్టీ కార్యదర్శి కొల్లు నర్సయ్య. మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీను కొల్లు.సత్యనారాయణ. గుండు నాగేశ్వరరావు. నెల్లూరు వెంకటేశ్వర్లు. కోదాడ రేవంత్ రెడ్డి. షేక్ బాబా షర్ఫుద్దీన్. చావా హరినాథ్. సజ్జ రామ్మోహన్ రావు. రావిళ్ళ జనార్ధన్. బత్తిని రవీంద్ర. ముంద్రా రవి. కొమ్మినేని నాగేశ్వరరావు. జహీర్. పొందూరు నాగరాజు. చల్లా వెంకటనారాయణ. చల్లా ఏడుకొండలు. జనార్దన్ రెడ్డి. మాదాల రాంబాబు.నర్రా రమేష్. పొనుగుబాటి సీతా రామయ్య. సోమపొంగ సహదేవ్. సజ్జ హరిప్రసాద్. చిట్టూరి మాధవరావు. దండా నాగేశ్వరరావు. బుర్రా హనుమంత రావు. నంబూరు లక్ష్మయ్య. బండార అశోక్. కట్ల లింగా రావు. బండారు బాబురావు. భావన సత్యం. సిరి పురపు సుభాష్ చంద్రబోస్ పసల వీరయ్య. గాడి పర్తి పూర్ణ చంద్రరావు. వాసిరెడ్డి కృష్ణారావు. భాస్కర్ రావు. లింగా జగన్. ముత్తవరపు శ్రీవత్సవ. వెంకటి. వనపర్తి నాగేశ్వర రావు. ముత్తవరపు వెంకయ్య. ఎర్ర నరసయ్య. కోదాటి లక్ష్మీనారాయణ. బెల్లం సుబ్బారావు. నరసింహారావు. సూరిబాబు. సుబ్బారావు.సాయి. శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.







## కనువిందు చేస్తున్న 'ఆరుద్ర' పురుగు..!

– కార్తె ప్రారంభంతోనే దర్శనమిచ్చిన ఆరుద్ర పురుగులు



**ఎల్లారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి)** ఆరుద్ర పేరు వినగానే మొదట గుర్తుకొచ్చేవి ఆరుద్ర పురుగులే. మే నెలలోనే వాతావరణం చల్లబడి మృగశిర కార్తిలో తొలకరి వాన కురవగానే నేలపై ఎర్రని బొట్టుగా మెరుస్తూ కనిపిస్తాయి. ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండ శివారులో పంట చేలల్లో గురువారం ఆరుద్ర పురుగులు కనిపించాయి. మేలోనే వర్షాలు మొదలవడంతో నెలపై తొలకరి చినుకులు కోరవడంతో ప్రాణం పోసుకుని నెల లోపలి నుంచి బయటకు వస్తాయి. వాతావరణంలో మార్పులు ఇతరత్రా కారణలతో ఆరుద్ర పురుగులు అరుదుగా కనిపిస్తున్నాయి. ముట్టుకోగానే ముడుచుకునే మనస్తత్వంతో కూడిన ఆరుద్ర పురుగులను చూడాలని చాలామంది అనుకుంటారు. మృగశిర కార్తి ప్రవేశించడంతో ఆరుద్ర పురుగులు తొలుక్కుమంటూ కాళ్ల ముందు కాళ్ళ ముందు మెరియడంతో వాటిని చూసినవారు ఆనందపడిపోయారు. మంగళవారం కురిసిన వర్షాలతో రుద్రపురుగులు మినుక్కు మంటూ మెరిశాయి.

## ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారుల ఆదేశం



**రాజంపేట(బిక్కనూరు) మే 28 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామంలో బుధవారం జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం కింద నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన ఉద్ఘాటించారు. ఈ పథకం నిరుపేదలకు సరసమైన గృహాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. పరిశీలన సమయంలో, "నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని" శ్రీనివాస్ హామీ ఇచ్చారు. "ఈ పథకం కింద అర్హులైన ప్రతి వ్యక్తికి ఇల్లు అందేలా చూస్తాము," అని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయడం ద్వారా సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల గృహ సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్, గ్రామ కార్యదర్శి మౌనిక, కిరణ్ రెడ్డి తదితర స్థానిక అధికారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంపై అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.

## రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు కోసం అధికారులతో సమీక్ష సమావేశం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్






**కామారెడ్డి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మరియు జిల్లాస్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏపీఎంఎస్, ఏ పీ ఓ ఎస్, లతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, ఉపాధి హామీ నీటి సంరక్షణ పనుల అంశాలపై సమీక్షించడం జరిగింది. రాజీవ్ వికాసం లో 50,000 అదేవిధంగా ఒక లక్ష రుణాలు ఎంపిక రేపటి లోపు పూర్తిచేయాలని మరియు నీటి సంరక్షణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసం లబ్దిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు

- మొదటగా రూ. 50 వేలు, రూ. లక్ష లోపు కేటగిరీల వారికి అందజేత
- లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి ఆర్థిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ
- కలెక్టర్లతో వీసీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి





**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, మే 28 :** యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్దిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్దిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూపాయల లోపు కేటగిరీకి చెందిన సుమారు లక్ష మంది లబ్దిదారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పైచిలుకు మంది లబ్దిదారులకు మంజూరీలు తెలుపడం జరుగుతుందని వివరించారు. ఐదు విడతలలో ఐదు లక్షల మంది లబ్దిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 6260 కోట్ల రూపాయలను, బ్యాంకు లింకేజీ కింద 1667 కోట్ల రూపాయలను కలుపుకుని సుమారు 8 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా యూనిట్లను స్థాపించుకుని ఆర్థిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లబ్ధిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. మంజూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం వాటి పనితీరు, నిర్వహణ తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెచ్చించే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒక ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఎక్కువ సంఖ్యలో స్థాపించినట్లైతే లబ్ధిదారుల మధ్య పోటీ విపరీతంగా నెలకొనే అవకాశం ఉన్నందున వేర్వేరు యూనిట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ వంటి వాటికి ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక చౌహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు, బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు



**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్ ఆర్‌సి** జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు: ఈనెల 29 నుండి జూన్ 02 వరకు చండీఘర్ లో జరిగే 43వ జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో బాలుర విభాగంలో ఎం.నిఖిల్ చంద్ర జక్రాన్ పల్లి సిహెచ్.అరవింద్ బడా భీంగల్ ఎల్.లక్ష్వేందర్ కుమార్ చౌట్ పల్లి, బి.చందు బోధన్ మరియు బాలికల విభాగంలో బి నిశిత వెస్లీ నగర్ తాండ డి.లిఖిత జైతాపూర్ ఎస్.సౌజన్య ఆర్మూర్, ఎం.గంగోత్రి ధర్పల్లిలు రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. రాష్ట్ర జట్టుకు కోచ్‌గా ఈ నరేష్ వ్యవహరిస్తున్నారు.

## అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 28:** కామారెడ్డి అయ్యప్ప దేవాలయంలో బీదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి అన్నదాత ఎర్ర రాజేష్ పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు కోరుకున్నార సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి బుధవారం పేద పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి గోనె శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్ ఓంకార్ నక్క శ్రీనివాస్ పబ్బ వేణు భాస్కర్ భక్తులు పాల్గొన్నారు


## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత



**నాగిరెడ్డిపేట్,మే28(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని పల్లెబొగుడ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు బుధవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చాలని ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారని,ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నంద్యా నాయక్,సీనియర్ నాయకులు శంకర్,తాండూర్ సొసైటీ డైరెక్టర్ బన్సీ,యూత్ ప్రెసిడెంట్ హరి,గ్రామ నాయకులు జగన్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న మున్సిపల్ ఉద్యోగి

పరామర్శించిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్ మే 28 ఆర్ సి (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి,మారుతీ రెడ్డి, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్మూర్ మున్సిపల్ ఉద్యోగి మామిడిపల్లి నివాసి, నరేష్, ను పరామర్శించడం జరిగింది.కుటుంబ సభ్యుల కోరిక మేరకు,పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ బకాయిలు చెల్లిస్తే,ఈఎస్ఐ ద్వారా మెరుగైన చికిత్స అలాగే ఉచిత చికిత్స లభిస్తుందని తెలుపగా,వెంటనే మున్సిపల్ కమిషనర్,కు తెలియజేసిపెండింగ్ లో ఉన్న36లక్షల రూపాయల బకాయిలనుఈఎస్ఐ వారికి చెల్లింప చేయడం జరిగింది.సనత్ నగర్ ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి నిజామాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రి నుండి రికమెండ్ కూడా చేయించడం జరిగింది.సనత్ నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో దీనికి సంబంధించి మెరుగైన చికిత్స లేనిచో,యశోద ఆసుపత్రిలోనే ఉంచి ఈఎస్ఐ ద్వారా ఆసుపత్రి బిల్లులు చెల్లించే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుంది. అందుకు కుటుంబ సభ్యులు వినయ్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 28:** కామారెడ్డి పట్టణ కేంద్రంలో విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయికృష్ణ ఈరోజు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి డి రాజు గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల 1)శ్లోక బ్రాంచ్–2 2) రోజ్వుడ్ ఛాంపియన్ 3)విఐపి యూనివర్సల్ స్కూల్ 4) ప్రెసిడెన్సీయల్ స్కూల్ 5)నారాయణ స్కూల్ 6) ఆరంభ స్కూల్ 7)వివేకానంద బి టాపర్స్ స్కూల్ లకుతేదీ: 22/ 5/ 2025,శుక్రవారం నాడు, ఇట్టి పాఠశాలలకు ఎటువంటి అనుమతులు లేవని కామారెడ్డి జిల్లా డీఈవో గారు అధికారికంగా పత్రికా ప్రకటన చేయడం జరిగింది. అయినా ఈ పాఠశాలలు కామారెడ్డి జిల్లా డీఈఓ గారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ, కరపత్రాల రూపంలో వాళ్ల పిఆర్ఓ లను ,కామారెడ్డి పట్టణంలో నీ కాలనీలలో తిప్పుతూ మా పాఠశాలలకు అన్ని అనుమతులు ఉన్నాయి, అని విద్యార్థిని ,విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను అసత్య ప్రచారం చేస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఇలాంటి పాఠశాలలపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి, కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న ప్రైవేటు విద్యా మాఫియా పై పూర్తి ఆధారాలతో ఆయన కలిసి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్లకు ఘన సన్మానం శ్రీరామ్ వెంకటేష్



**రాజంపేట (బిక్కనూర్) మే 28 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువా కప్పి, ప్రశంసాపత్రాలు అందజేశారు.శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల త్యాగాలను కొనియాడారు. "యువత విద్యతోనే ముందుకు సాగాలి, ప్రగతి సాధించాలి. ఇదే మా ఆశయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

– మానాల మోహన్ రెడ్డి, కైలాస్ శ్రీనివాస్



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 28** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ అన్నారు. బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి సమాచారం లేదని ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం కార్యకర్తలు జిల్లాల అధ్యక్షులను కలిసేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించారు. జిల్లాల అధ్యక్షులు మోహన్ రెడ్డి, శ్రీనివాస్ ఏనుగు వర్గీయుల వద్దకు చేరుకొని పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కలుపుకొని వెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఏనుగు వర్గీయులు శాంతించారు.ఈ కార్యక్రమంలో అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజు, ఉమ్మడి జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, అబ్జర్వర్ లు వేణుగోపాల్ యాదవ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను సర్పంచిగా గెలిపించడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 28** బాన్సువాడ నియోజకవర్గం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మిర్జాపూర్ గ్రామానికి సంబంధించిన సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టో పోస్టర్ని గ్రామ పౌరుడు సబ్బిడి రమేష్ ఎమ్మెస్సీ ,పీహెచ్డి స్కాలర్ మాజీ విద్యార్థి ఉద్యమ నాయకుడు ఉస్మానియా యూనివర్సిటీ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం ఉద్దేశించి సబ్బిడి రమేష్ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన నాయకుడు చట్టబద్ధమైన వ్యక్తి ఉన్నట్లయితే గ్రామంలో 100 కుటుంబాలు బాగుపడతాయి అదే గ్రామ ప్రజలు చట్ట విరుద్ధమైన నాయకుని ఎన్నుకున్నట్లయితే ఆ ఎన్నుకున్న వ్యక్తి ఒక కుటుంబం బాగుపడుతుంది కాబట్టి రాబోయే సర్పంచ్ ఎన్నికలలో నన్ను భారీ మెజారిటీతో గెలిపించలని గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో బాలరాజు శ్రీనివాస్ , సాయిలు, దేవిసింగ్, రాజు, శ్యామ్ కుమార్ నియోజవర్గ నాయకులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 28.** బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు పోచారం భాస్కర్ రెడ్డి , మానాల మోహన్ రెడ్డి , కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ , పిసిసి సంస్థగత అబ్జర్వర్లు సత్యనారాయణ గౌడ్ , వేణుగోపాల్ యాదవ్ , నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

– పోలీసులకు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు




పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి గోవుల సంరక్షణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పెద్ద శంకరంపేట మండలం బిజెపి పూర్వ అధ్యక్షులు కోణం విఠల్.. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ బిజెపి నాయకులు బుధవారం పోలీస్ స్టేషన్ లో ట్రైనింగ్ ఎస్ఐ అరవింద్ మరియు పోలీస్ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా మెదక్ జిల్లాలో గోవులను అక్రమంగా కబేలాలకు తరలించి నిర్దాక్షిణ్యంగా వధిస్తున్నారని పేర్కొన్నారు.. గోవధ చట్టాన్ని ముల్లంగించి గోసంతతి యొక్క అక్రమ రవాణా విపరీతంగా జరుగుతుందన్నారు. ఆటోలు లారీల్లోనే కాకుండా కంటైనర్ లలో రవాణా చేస్తున్నారన్నారు.. గోవులతోపాటు ఆరోగ్యకరంగా ఉన్న ఎద్దులు దున్నలు గేదలు లేక దూడలను సైతం అనుమతులు లేకుండా అక్రమంగా వధిస్తున్నారని.. గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేకంగా పోలీసులు నిఘాబెట్టి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.. సకల దేవత స్వరూపం గోమాత వేద కాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా భావించి పూజించడం జరుగుతుందన్నారు.. అలాంటి గోవులను వధించడంతో గోసంతతి తగ్గిపోతుందని గోవులను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు ఎర్ర శ్రీహరి.. రవీందర్ సుభాష్ మహేష్ అంజయ్య శ్రీనివాస్ తదితరులున్నారు.

# మోడల్ హౌస్ నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్






మెదక్ (ప్రజాజ్యోతి) ,మే,28 : ప్రభుత్వం నిర్ధారించిన ఇందిరమ్మ ఇంటి నమూనా ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు తమ ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం తూప్రాన్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రతీకగా రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేపట్టి పూర్తి దశలో ఉన్నాయని జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారులు ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ మోడల్ హౌస్ ను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, గృహ నిర్మాణ శాఖ పిడి మాణిక్యం కు ఆదేశించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీతో అందిస్తుందని, మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకున్నట్లయితే బిల్లులు త్వరిత గతిన మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఎంపీడీవో ఇతర అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

– అపరిచిత మేసేజ్, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన



ప్రజా జ్యోతి రేగోడ్: మే 28: ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగివుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని రేగోడ్ సబ్ ఇన్స్పెక్టర్ పోచయ్య అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్తా లో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పోచయ్య మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబరు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. అదే విధంగా ఇందుకు నిర్దేశించిన వెబ్ సైట్ www.cybercrime.gov.in సందర్శించవచ్చన్నారు. సైబర్ నేరాలపట్ల అందరిలో అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో జిల్లా అధికారులు అదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాజీ కో ఆప్షన్ చోటుమియా, యువజన సంఘాల నాయకులు మహేష్, వంశీ, సురేష్, సంపత్, స్థానికులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

నంగునూరు( ప్రజా జ్యోతి) గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్ మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ సూచించారు. రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకుల గ్రామ శివారులో ఉపాధి హామీ కార్మికులు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతలపై బుధవారం అవగాహన కల్పించారు. మహిళలకు ఏ రకమైన ఇబ్బందులు జరిగిన మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దని తెలిపారు. ప్రజలు, మహిళల రక్షణ చట్టాలు, షీటీమ్ నిర్వహిస్తున్న విధులు, షీటీమ్ ద్వారా రక్షణ అనే అంశాలను వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పోక్సో, షీ టీంలు, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దన్నారు. సోషల్ మీడియాకు దూరం ఉంటే భవిష్యత్ మంచిగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత తమ ముఖ్య బాధ్యత అని చెప్పారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని తెలిపారు. సెల్ ఫోన్ ను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలని చెప్పారు. వేసవి కాలంలో పిల్లలను అయినందున ఎటు పడితే అటు పంపవద్దని, ఈతకు వెళ్ళే పిల్లలతో సంరక్షకులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర గానీ, డాబాపై గానీ పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మహిళలు వ్యవసాయ పనులకు ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుందని,జాగ్రత్త పడాలన్నారు మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసినా, అవ హేళనగా మాట్లాడినా వెంటనే డయల్ 100 కు గానీ, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు శ్రీనివాస్, ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

– ఎరువుల దుకాణాన్ని పరిశీలించి హెచ్చరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ (ప్రజాజ్యోతి), 28 మే : చేగుంట మండల కేంద్రంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును బుధవారం నాడు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ను మరియు ఎరువుల నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు సకాలంలో నాణ్యమై అందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగా వ్యవసాయ ,పోలీస్ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల షురూ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్పైరి డేట్ లోపు అమ్మాలని, నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా సూచించిన నాణ్యమైన పత్తి విత్తనాలు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించడం జరిగింది అన్నారు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సూచించారు.జిల్లావ్యాప్తంగా యూరియా 8,115 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 745 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2,738మెట్రిక్ టన్నులు, పొటాష్ 450మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 280మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 12326 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయ న్నారు.ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 31 సంవత్సరాలకు కలిసిన మిత్రులు

– ఘనంగా 1993–94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

– ఉపాధ్యాయులకు సన్మానించి గత అనుభవాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు




కొల్చారం (ప్రజాజ్యోతి) వాళ్లంతా 31 సంవత్సరాల క్రితం రంగంపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం మండలంలోని ఘనపూర్ ప్రాజెక్టు సమీపంలో ఉన్న సాయి దుర్గా ఫంక్షన్ హాల్ లో రంగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన1993 – 94 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గత అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు. పాఠశాలలో తాము గడిపిన మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 31 సంవత్సరాల తర్వాత వివిధ రంగాలలో ఎక్కడెక్కడ స్థిరపడిన వారంతా కలిసి పండుగ వాతావరణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు ఎం.వెంకటేశం, వెంకట్ రెడ్డి, రామచందర్,, శ్రీనివాస్, ముల్లెల రమేష్, దుర్గం నర్సింలు, వై శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, ఆంజనేయులు, లింగం, నగేష్, నారాగౌడ్, లక్ష్మీనారాయణ తదితరు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట అవగాహన సదస్సు



చేర్యాల,మే28(ప్రజాజ్యోతి):చేర్యాల పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో %ంఎఅస్త్రవత్ఖు% మొక్కజొన్న కంపెనీ వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ రైతులు %చీఖ%6802 మొక్కజొన్న రకం వాడటం వాళ్ల అధిక దిగుబడి పొందుతారని తెలిపారు. అధిక దిగుబడి పొందాలంటే ఏ సమయంలో ఏ మందులో వాడాలో రైతులకు తెలియజేశారు. సమావేశం అనంతరం చేర్యాల మండలంలోని పది గ్రామాలలోని పది మంది ఆదర్శ రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కొమురవెల్లి,మే 28,(ప్రజాజ్యోతి) కొయ్యాడ వెంకటేష్ తండ్రి యాదగిరి అనే వ్యక్తి అనగా తేదీ 27-05-2025 నాడు రాత్రి సుమారు 10 గంటల సమయంలో తను కిరాయికి ఉంటున్న కొమురవెల్లి లోని చెరువుగట్టు దగ్గరలో ఉన్న గదిలో ఉరివేసుకొని మరణించాడు.తన భార్య కొయ్యడ పద్మ చెప్పిన దాని ప్రకారం తన భర్త గత కొంతకాలంగా మద్యానికి బానిసై తనకు తాగడానికి డబ్బులు ఇవ్వమని వేధించేవాడని అదేవిధంగా రాత్రి మద్యం సేవించి తనతో గొడవ పెట్టుకొని తన గదిలోకి వెళ్లి గడియ పెట్టుకున్నాడు.తను ఎంత పిలిచినా గడియ తీయకపోవడంతో పడుకున్నాడేమో అని భావించి తను బయటనే పడుకున్నది మరుసటి రోజు ఉదయం అనగా తేదీ 28-5-2025 నాడు సమయం అందాజ 11 గంటలకు గది తలుపు కొట్టగా తన భర్త ఎంతకీ తలుపు తీయకపోవడంతో భయమేసి చుట్టుపక్కల వారి సహాయంతో తలుపు బద్దలు కొట్టగా తన భర్త కొయ్యడ వెంకటేష్ ఉరి వేసుకుని మరణించి ఉన్నాడు అని, ఇట్టి విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి


– నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి



వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 28: మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం అరెగూడెం గ్రామానికి చెందిన కౌడే అనుష అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అనుష భర్త రాజు కుటుంబ పరిస్థితి బాగాలేక వైద్య ఖర్చుల నిమిత్తం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సిఎంఆర్ఎఫ్ ద్వారా బాధితురాలు కౌడే అనుష్క %ఎఱ% రూ.1.70 ఎల్ఓసిసీ మంజూరు చేయించారు .ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్ఓసి చెక్కును బుధవారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులు అనూష భర్త రాజు కీ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి, ఆరెగూడెం మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు చాకలి ఏషయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ గారికి రామకోటి పుస్తకం అందజేసిన రామకోటి రామరాజు

ఏసీపీ నర్సింలు గారిచే రామనామాలు లిఖింపజేపించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు




గజ్వేల్ మే 28 ప్రజా జ్యోతి రామ నామమే శాశ్వతమని, ప్రతి ఒక్కరిచే గత 26 సంవత్సరాలనుండి రామనామాన్ని లిఖింపజేపిస్తున్న గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు బుధవారం నాడు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన %ూబ్రూ% నర్సింలు గారికి శాలువ కప్పి రామకోటి పుస్తకాన్ని అందించారు. అందులో శ్రీరామ నామాలను లిఖించి భక్తిని చాటుకున్నారు ఏసీపీ నర్సింలు గారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ లోక కళ్యాణర్థం నేను తలపెట్టిన 1000కోట్ల లిఖిత రామకోటి మహాయజ్ఞంలో అందర్నీ బాగా స్వాములను చేయడమే నా లక్ష్యం అన్నారు. పీఠాదుపతులు, రాజకీయ నాయకులతో పాటు అన్ని శాఖలకు చెందిన వారు ప్రతిరోజు రామకోటి సంస్థ అందించిన పుస్తంలో రామ నామాలు లిఖిస్తున్నారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలలో మా ద్వారా రామనామాన్ని లిఖిస్తున్నరన్నారు.పీఠాదుపతులు, రాజకీయ నాయకులతో పాటు అన్ని శాఖలకు చెందిన వారు ప్రతిరోజు రామకోటి సంస్థ అందించిన పుస్తంలో రామ నామాలు లిఖిస్తున్నారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలలో మా ద్వారా రామనామాన్ని లిఖిస్తున్నరన్నారు.

## నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశం

- నేడు జరిగే మెగా జాబ్ మేళాకు హాజరవ్వాలి
- నిరుద్యోగ యువతకు కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి పిలుపు



**తాండూర్ మే 28 ప్రజా జ్యోతి :** నేడు ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే సువర్ణ అవకాశం కల్పిస్తూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో తరలి వెళ్లాల్సిన అవసరం ఉందని కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నిరుద్యోగ యువతకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న ఎంతోమంది నిరుద్యోగులు ఎలాగైనా ఉపాధి అవకాశాలు పొందాలనే లక్ష్యంతో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరుగుతారని చెప్పారు. అలాంటి పరిస్థితులు మన తాండూరు లోని నిరుద్యోగ యువతకు రాకుండా ఉండడం కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో నేడు (29న) నిర్వహించే మెగా జాబ్ మేళాకు తాండూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగులు అందరు కూడా హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నో కంపెనీలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం తాండూర్ పట్టణ శివారులోని వినాయక కన్వెన్షన్ లో ఇంటర్వ్యూలు నిర్వహించడం ఇదో గొప్ప అవకాశం అన్నారు. ఇలాంటి అవకాశం ఉండటంతో నిరుద్యోగ యువత అరతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ ఇంటర్వ్యూలకు తప్పనిసరిగా హాజరై తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి సూచించారు.

## నిరుద్యోగులకు సువర్ణ అవకాశం

- నేటి మెగా జాబ్ మేలకు నిరుద్యోగులు అందరూ హాజరు కావాలి
- మల్కాపూర్ గనికార్మిక సహకార సంఘం చైర్మన్ యస్ పందరి



**తాండూర్ మే 28 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలో ఈ రోజు (29న) జరిగే మెగా జాబ్ మేళాకు తాండూరు మండలంలోని నిరుద్యోగ యువకులు భారీ సంఖ్యలో తరలి రావాలని తాండూర్ మండలం మల్కాపూర్ గనికార్మిక సహకార సంఘం చైర్మన్ యస్ పందరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నడు లేని విధంగా తాండూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రముఖ కంపెనీల యాజమాన్యాలనే తాండూరుకు తీసుకురావడం శుభ తరుణం అన్నారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని వినయక కన్వెన్షన్ లో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్ మేళా కు నిరుద్యోగ యువత తరలిరావాలని కోరారు.

## ఈ నెల 29న తాండూర ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతీ,యువకులకు సద్వినియోగం చేసుకోవాలి
- యాలల మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోనేటి అమృతప్ప



**యాలాల్ మే 28 ప్రజాజ్యోతి :** తాండూర్నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 29న తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ యాలాల్ బీసీ సెల్ అధ్యక్షులు కోనేటి అమూర్తప్ప అన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) సహకారంతో దాదాపు 50 కంపెనీ నుంచి మెగాజాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.29న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ కంపెనీలలో 10వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు సమన్వయంతో జాబ్ మేళాను జయప్రదం చేసేవిధంగా పనిచేయాలన్నారు.తాండూరు నియోజకవర్గం నుండి ప్రతి కుటుంబ నుంచి నిరుద్యోగులను తరలించేలా చూడాలన్నారు.

## ఎక్మాయి గ్రామంలో ఉచిత కంటి వైద్యం శిబిరం






**బషీరాబాద్ మే 28 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామం లో బోర్న్ టూ సర్వ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.శ్రీ సాయి కంటి వైదశాల డా.మురళి మోహన్ గారిచే ఉచితంగా కంటి పరీక్షలు చేయడం జరిగింది. బోర్న్ కార్యక్రమానికి సంద్రస సుకుమార్ స్పాన్సర్ చేశారు ఈ యొక్క కార్యక్రమానికి బోర్న్ టూ సర్వ్ మెంబెర్స్ సిబ్బంది అనిల్,మణి రత్నం,అనిల్ కుమార్,అజయ్ రెడ్డి, పాల్గొనడం జరిగింది, కంటి పరీక్షలు చేసుకున్న వారు ఈ సందర్భంలో మాట్లాడుతూ చక్కగా కంటి పరీక్షలు చేయడం జరిగింది ఏవైనా లోపాలు ఉంటే మందులకు తగ్గేది ఉంటే మందులు ఇస్తామన్నారు, లేకుంటే ఉచితంగా కంటి పరీక్షలు చేస్తామని అన్నారు, ఇట్టి కంటి పరీక్షలు నిర్వహించిన బోర్న్ టు సర్వే వారికి మా గ్రామం తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్,బషీరాబాద్ మండల మాల మహానాడు అధ్యక్షులు విజయ్ కుమార్, అంబేద్కర్ సంఘ యువకులు కాశినాథ్, కమల్ కుమార్, శామప్ప, రమేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, మే 28 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని ఎర్రగడ్డపల్లి గ్రామానికి చెందిన ఆనంద్ తమ్ముని కొడుకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అద్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, జాక్ రవి, గౌస్ పాషా తదితర నాయకులు పాల్గొన్నారు.

## జై హింద్ యాత్ర ర్యాలీ, సభ వేదికను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మే 28(ప్రజా జ్యోతి) :** రేపు 29/05/2025 రోజున జరుగబోయే జై హింద్ యాత్ర ర్యాలీ, సభ ఏర్పాట్ల పై టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ అధ్యక్షులు సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి కలిసి జకుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పర్యవేక్షించారు.



# రేవంత్ రెడ్డి గారి ఆశయానికి మనోహర్ రెడ్డి గారి ఆచరణ



- నిరుద్యోగ యువత జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలి
- బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్

**బషీరాబాద్ మే 28 ప్రజా జ్యోతి :** ప్రతి కుటుంబానికి ఉద్యోగం అన్న ఆశయంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారుసీఎం ఆశయానికి అనుగుణంగా ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మరో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్ అన్నారు ఈ సందర్భంలో మాట్లాడుతూ.మే 29న తాండూరులోని వినాయక కన్వెన్షన్ సెంటర్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళా తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఉంటుంది. ఈ మేళాలో 50కి పైగా ప్రైవేట్ సంస్థలు పాల్గొంటున్నాయి. దాదాపు 10 వేల ఖాళీల భర్తీకి ఈ సంస్థలు నోటిఫికేషన్ ఇచ్చాయి.

పదో తరగతి నుంచి పీజీ వరకు అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువత భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాముల్ని చేయాలన్నదేకాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇక ఈ జాబ్ మేళాలో మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్, ఫార్మసీ, రియల్ ఎస్టేట్ వంటి విభిన్న రంగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉండగా, ఎంపిక కాలేకపోయిన వారికి 3 నెలల పాటు ఉచిత శిక్షణ, వసతి, భోజనం కలిపి మరింత నైపుణ్యం పెంపొందించే అవకాశాన్ని కూడా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందిస్తున్నారు. కాగా గతంలో విజయవంతంగా నిర్వహించిన జాబ్ మేళా ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగాలు సమకూర్చారు అని బషీరాబాద్ మండలం మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్ అన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారుల ఎంపిక సర్వే

- రెండు గ్రామాలలో చెంచు కుటుంబాలు ఉన్నట్లు గుర్తించిన హౌసింగ్ అధికారులు - వివరాలు వెల్లడించిన హౌసింగ్ డిఈ కలిమోద్దీన్ - ఏఈ నాగరాజు

**తాండూర్ మే 28 ప్రజాజ్యోతి :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ అనే పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నివాసం ఉండే పేద కుటుంబాల ఇండ్ల నిర్మాణం కోసం వివరాల సేకరణ చేసేందుకు హౌసింగ్ శాఖ అధికారులు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు సబ్ డివిజన్ హౌసింగ్ డీ ఈ కలిముద్దీన్ పర్యవేక్షణలో తాండూరునియోజకవర్గంలోని తాండూర్,బషీరాబాద్, పెద్దేముల్, యాలాల మండలకు చెందిన హౌసింగ్ ఏ ఈ లు లబ్ధిదారులను గుర్తించడం కోసం సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డీ ఈ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహాయం కోసం (పియంఏవై జి) ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయం కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకానికి గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద కుటుంబాల లబ్ధిదారులకు జాతి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలుగా పనిచేస్తున్న వారి ఆధార్ కార్డు, ఉపాధి హామీ పుస్తకం వంటి వరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి లాగిన్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా తాండూర్ నియోజకవర్గంలోని జలాల్ పూర్, చైతన్య నగర్ గ్రామాలలో అత్యధికంగా చంచుల కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. అట్టి కుటుంబాలకు సంబంధించిన వివరాలను సర్వే ద్వారా గుర్తించి జన్మన్ అనే యాప్ ద్వారా వివరాల నమోదు చేయడం జరుగుతుందన్నారు. తాండూరు మండలంలోని వీరా రెడ్డి పల్లి,వీర్శెటీ పల్లి, ఎల్మకన్న, గోనూర్ తదితర గ్రామాలలో మండల





ఏఈ నాగరాజు గ్రామపంచాయతీ కార్యదర్శి రవి సమక్షంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.

## శ్రీ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 28(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలో శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం రెండో వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాళు ్ర మాట్లాడుతూ నిజాంపేట్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ అనతి కాలంలోనే అభివృద్ధి చెందిందన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘువేంద్ర రావు, రవి కిరణ్, బాలాజీ నాయక్,బొర్రా దేవి చందు ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు 102వ జయంతి అంటే తెలుగుజాతికి పండగ రోజు

కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 28(ప్రజా జ్యోతి) :** నంద మూరి తారక రామారావు జయంతికన్నుల పండుగగా జరుపు కున్న బహుదూర్ పల్లి కమ్మ సంఘం. యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నంద మూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిచి శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ బహుదూర్ పల్లి కూడలి వద్ద కమ్మ సంఘం తరపున నందమూరి తారకరామా రావు జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాతూ పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్.అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా.. ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే.. "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించు కోవడం కాదు.. చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం.. సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం.ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రల్లో చూడలేదు. తెలుగు సినీచరిత్రలో ఎవరెస్టుగా ఎన్టీఆర్ ఎదిగారు.. నీతి నిజాయతీ, పట్టుదల ఎన్టీఆర్ ఆయుధాలు. ఆత్మగౌరవం, ఆత్మాభిమానాన్ని వీడని నాయకుడు..33 ఏళ్లు వెండితెరకు..13 ఏళ్లు రాజకీయాల్లో అద్వితీయ చరిత్ర సృష్టించారు. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా.. రైతులకు నేస్తం.. అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్.అధికారం అంటే బాధ్యత... పదవి అంటే సేవ అని నిరూపించారు ఎన్టీఆర్.అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావు మరొక్కమారు ఘన నివాళి అర్పిస్తున్నాను అని కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి తెలియజేశారు.కమ్మ సంఘం అమోఘం నరదేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు తదితరులు;పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు తెలుగుజాతి వెలుగు బావుట, తెలుగుజాతి కీర్తి పతాక అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ వసంతనగర్ లోని బస్ స్టాప్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బండి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. నటుడిగా కళారంగానికి, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజలకు ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రిగా పాలనలో ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయఅన్నారు. మహిళలకు తొలిసారిగా ఆస్తిలో హక్కును కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. ఆయన పేరులోనే వైబ్రేషన్ ఉందన్నారు. ఎన్టీఆర్ క్రమశిక్షణ పట్టుదల దీక్షతో ఎదిగి తెలుగు ప్రజలందరికీ ఆరాధ్య దైవంగా మారారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికి ఓ గుర్తింపును గౌరవాన్ని సాధించిపెట్టిన ఆయన జీవితం ధన్యం అన్నారు. నేటి యువతకు ఎన్టీఆర్ జీవితం ఒక గ్రంథంలా ఉపయోగపడుతుందన్నారు. ఎన్టీఆర్ కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా ఎదిగిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, దినేష్ కుమార్, శివ కుమార్ గౌడ్, ఫన్నీ, అప్పారావు, ఎస్ మధు, శ్రీనివాస్ బాబు, కే సత్యనారాయణ, భాను, లక్ష్మీనారాయణ, యుగేందర్, శ్రీను, శ్రీనివాసరావు, సాయిబాబా చౌదరి, శివ చౌదరి ,రమణ, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..

- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, మే 28 (ప్రజాజ్యోతి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు అలాగే ఎంతో మంది ఆత్మ బలిదానాల త్యాగాలు ఫలితం, ఎన్నో కేసులు, ఎన్నో అవమానాలతో జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సందర్భంగా పరిగి నియోజకవర్గంలో మున్సిపల్ కార్యాలయంలో, ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, పార్టీ కార్యాలయాల్లో, జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించలని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు యువకులకు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో కృషి చేసినటువంటి గొప్ప వ్యక్తులను వారు చేసిన ఉద్యమ పోరాట పటిమను గుర్తు చేస్తూ తెలంగాణ సాధించిన ఆకాంక్ష కొనసాగే విధంగా చేసుకోవాలని మహేష్ రెడ్డి అన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి దుండిగల్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 28(ప్రజా జ్యోతి) :** దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ - మియాపూర్, బహదూర్ పల్లి - కొంపల్లి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. అదేవిధంగా మల్లం పేట్ రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు వంటి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డులలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి దుండిగల్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ట్రాఫిక్ ఏసిపి గిరి ప్రసాద్, ఎమ్మార్వో మతిన్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పిన్రోల్ ద లాండ్రీ ప్లానెట్‌ను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 28(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింహపురి కాలనీ వాసులు కౌశిక్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న స్పిన్రోల్ ద లాండ్రీ ప్లానెట్ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్ ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ రఫత్, సంజీవ రెడ్డి, గణేష్ , మురళి కృష్ణ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా ను నియంత్రించేందుకు అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు ఏర్పాటు

**-జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్**



జగిత్యాల, మే28,(ప్రజాజ్యోతి): పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అని అన్నారు. ఈ చెక్‌పోస్టుల లో 24 గంటలూ నిరంతర నిఘాలో ఉంటాయని, పోలీసు శాఖ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది షిఫ్టుల వారీగా సమన్వయంతో పనిచేస్తారని ఎస్పీ వివరించారు పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని, అనుమతి పత్రాలు లేకుండా అవులు, దూడలను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పశువులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, ఎవ్వరు తమ ఆధారాలు లేకుండా రవాణాతో పాల్గొనరాదని సూచించారు. ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదని, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద రవాణా గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే మరియు అసత్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, మే 28,(ప్రజాజ్యోతి) జగిత్యాల పట్టణం 25, 26వ వార్డులో 40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో





కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్పన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరినాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఆరుముల్ల పవన్ షకీల్ చిక్కుల భూమయ్య డిఈ నాగేశ్వర్ ఏఈ శరన్ టీపీఓ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పట్టణ ఆయా వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, మే 28,(ప్రజాజ్యోతి) జగిత్యాల పట్టణ ఓల్డ్ హైస్కూల్ లో జగిత్యాల ఐఎంఏ కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం ప్రారంభించి పరీక్షల సరళిని పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు






డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఐఎంఏ అధ్యక్షులు డా.హేమంత్ డా.మోహన్ రెడ్డి డా.వజ్రాలగంగాధర్ డా.మధు డా.ప్రవీణ్ ఐఎంఏ కార్యదర్శి డా.శ్రీనివాస్ కోశాధికారి డా.సుధీర్ మాజీ అధ్యక్షులు డా.సురేష్ మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్ మాజీ జెడ్పీటీసీ ఎల్లారెడ్డిపెద్దులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు మృతదేహాలను కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధం

**హైకోర్టు ఆర్డర్ పాటించని కేంద్ర%శీ%, ఛత్తీష్ ఘడ్, ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు చేపట్టాలి**

**పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 28: :నారాయణ పూర్ బూటకపు ఎన్ కౌంటర్ మావోయిస్టుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం పై సహచరుల మృతిపై అనుమానాలు వ్యక్తపరుస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. డిమాండ్స్ 1) మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవ రావు, ఇతర సహచర



నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రజాసంఘాల నాయకులు హాజరై మాట్లాడుతూ ఈనెల 21 నాడు నారాయణపూర్ ఎన్కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాల అప్పగింతపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ ఛత్తీష్ ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం అక్కడి పోలీస్ వర్గాలు కుటుంబ సభ్యులకు మావోయిస్టు మృతదేహాలను ఇవ్వకుండా నాలుగు రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తూ చివరకు పోలీసులే దహన సంస్కారాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని అన్నారు. ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛ, ఆర్టికల్ 21ప్రకారం మృత దేహాలకు కూడా మానవ హక్కులు ఉంటాయని వాటిని పాటించకుండా కుటుంబ సభ్యులకు మృత దేహాలను అప్పగించకుండ వేధింపులకు గురి చేసారని ఆరోపించారు. కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవ రావు, సభ్యుల బూటకపు ఎన్ కౌంటర్ పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించాలి 2) ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి


3) మావోయిస్టు పార్టీ తో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంకూరి లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి కొమురయ్య, పులిపాక రవీందర్ విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ కెవిపిఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లేపల్లి అశోక్, మోదుంపల్లి శ్రావణ్ ఉద్యమ కారుల టీజేఏసీ రాష్ట్ర నాయకులు అంజనేయ శర్మ సుచరిత, పర్వతాలు, సత్యనారాయణ,గాండ్ల మల్లేశం,సుధాకర్, జగన్, సంతోషిని, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన సౌకర్యాలు కల్పించకుంటే కదంతొక్కుతాం

**-అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీర్చాలి**

**-మునిసిపల్ కమీషనరుకు బిజెపి నేతల వినతి**

పెద్దపల్లి జిల్లా ,ప్రతినిధి , (ప్రజాజ్యోతి) మే28: వర్షాకాలం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు వినతిపత్రం అందించిన వారిలో నాయకులు పిట్ట భాస్కర్, జట్టి రాజు, సాయికృష్ణ, భూషనవేని శ్రీనివాస్, నరేష్, శివంగారి సతీష్, రాజేశం, అక్కెపల్లి క్రాంతి కుమార్, ఎం డి



డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి మునిసిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్‌కు వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం బిజెపి నేత పల్లె సదానందం మాట్లాడుతూ, మునిసిపల్ పరిధిలోని 36వార్డుల్లో పరిశుభ్రత కనుమరుగయ్యిందని, డ్రైనేజీ వ్యవస్థ విచ్ఛిన్నం అయ్యిందని ఆరోపించారు. అంతర్గత రోడ్లు అధ్వాన్న పరిస్థితికి చేరుకున్నాయని, రంగంపల్లి చీకురాయి రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి మునిసిపల్ శాఖ పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని, సరిపడా నిధులు వెచ్చించడంలో సర్కారు పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు, మండి హౌజులు, కబ్బాని బిర్యాని, టీ, టిఫిన్ హోటల్లపై చర్యలు తీసుకోవాలని సదానందం కోరారు.



ఫహీం, మోర మనోహర్, కాసనగొట్టు విజయ్, మంథని కృష్ణ, అఖి, రామగిరి అఖిల్, రెడ్డి సందీప్, వెంకటేష్, సోడా బాబు, దాతరాజు రమేష్, మేరుగు రమేష్, కొమిరెశెట్టి రమేష్, మిట్టపల్లి వెంకటేషం, నూనేటి సంపత్, బండ కరుణాకర్, సుధాకర్, కుక్క అంజి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా తక్కువగా వాడండి - సాగు ఖర్చుని తగ్గించండి

**-రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ సహాయ సంచాలకులు రామ రావు.**

కోనరావుపేట:మే.28(ప్రజా జ్యోతి) రైతులకు మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, కోనరావుపేట వారితో వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు మరియు రావేప్ విద్యార్థినులు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి-నేల తల్లి ఆరోగ్యాన్ని



కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని ఈ రోజు కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఆదర్శ సొసైటీ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా రైతులను వచ్చే వానాకాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులందరూ యూరియాను తక్కువగా వాడటం వలన చీడ పీడలు తగ్గే అవకాశం ఉంటుంది, తద్వార పంట సాగు ఖర్చుని తగ్గించుకోవచ్చు. అలాగే పంట మార్పిడి పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ సహా సంచాలకులు, వేములవాడ డివిజన్ శ్రీ. రామారావు మాట్లాడుతూ రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే రాబోయే 10 రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ కాపాడండి, రశీదులను భద్రపరచండి-కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి-బిందు తుంపరల సేద్యాన్ని అవలంబించండి, పంట మార్పిడి పాటించండి-సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి-పర్యావరణాన్ని కాపాడండి అనే ఆరు అంశాలను రైతులకు వివరంగా తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే పైన తెలిపిన ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారి శ్రీ. సందీప్ గారు ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ, రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వేములవాడ డివిజన్ వ్యవసాయ సహా సంచాలకులు శ్రీ. రామారావు మరియు జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీ.సందీప్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీమతి. ప్రవంతి, సహజ, వర్ష, , శ్రీ. రమేష్ మరియు రావేప్ విద్యార్థినులు మరియు ఆదర్శ సొసైటీ చైర్మన్ శ్రీ. కిషన్ రెడ్డి, శ్రీరామ సొసైటీ చైర్మన్ శ్రీ. రాంప్రసాద్ మరియు మాజీ సర్పంచ్ నర్సయ్య, ఉపసర్పంచ్ రామిరెడ్డి మరియు ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులను అభినందించిన డి.ఎస్.పి రాములు

మెట్ పల్లి ప్రతినిధి, మే 28, ప్రజా జ్యోతి : ఇటీవలే జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ అధ్వర్యంలో ప్రధాన కార్యాలయము హైదరాబాద్ లో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షల్లో మెట్ పల్లి కేంద్రానికి చెందిన ఐదుగురు విద్యార్థులు జి. శ్రేయాన్ కార్తిక్, జి. శ్రీకేష్, వి. శ్రీవాస్తవ్, ఎ. కృతిక్, వి. శ్రీనిధి లు ఉత్తీర్ణత పొంది,



బ్లాక్ బెల్ట్ లు సాధించిన సందర్భంగా జె.కె.ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ మెట్పల్లి కరాటే శిక్షకులు వంశీ నాయుడు అధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మెట్ పల్లి డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి రాములు విద్యార్థులకు సాధించినా ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేసి, అభినందించి సత్కరించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చి బ్లాక్ బెల్ట్ సాధనకు కృషి చేసిన మెట్పల్లి బ్రాంచ్ కరాటే మాస్టర్ వంశీ నాయుడును డి.ఎస్.పి ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. అనంతరం జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, విద్యార్థుల తల్లితండ్రులను కూడా డి.ఎస్.పి రాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్, కరాటే శిక్షకులు వంశీ నాయుడు, విశ్వ తేజా, శివ,సురేందర్, అభ్యాలందార్ గంగాధర్, అరుణ్ కుమార్, రాజేందర్, నాగభూషణ్, కరాటే విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన ధన్వంతరి ఆలయ కమిటీ

జగిత్యాల, మే 28, (ప్రజాజ్యోతి): ధన్వంతరి ఆలయ కమిటీ సభ్యులు బుధవారం రోజున ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజరాజేశ్వర దేవాలయము వరకు లింకు రోడ్డుకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవము చేశారు.అట్టి కార్యక్రమములో శ్రీ సూర్య ధన్వంతరి దేవస్థానం కమిటీ వారు కలిసి వేసిన రహదారిలో మధ్యలో నుండి శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయముకు వెళ్ళు రహదారి



చిన్నగా ఉండటం వల్ల పోయే భక్తులు రావడానికి చాల ఇబ్బందులు ఎదురు అవుతున్న దృష్ట్యా ముఖ్యంగా వానకాలం నడవడానికి కూడ రావడం లేదు ఈ రహదారికి సిమెంటు రోడ్డు శాంక్షన్ చేయ్యగలరని ఎమ్మెల్యే కి దేవస్థానము తరుపున కమిటీ వారు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ %చైర్మన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న అధ్యక్షులు పాల్తె పు శంకర్ ఉపాధ్యక్షులు డాక్టర్ గుడిసె వెంకట్రాజం ప్రధాన కార్యదర్శి వద్దగట్ట శంకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వొద్దాల శ్రీనివాస్ ధర్మకర్త ఆ పుటు రామచంద్రం గుమ్మళ్ల అంజయ్య భారతాల రాజాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో సైబర్ నేరాల గురించి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమము

**ఫోక్సో, సైబర్ నేరాల గురించి డీఎస్పీ రఘు చందర్ చే అవగాహన శిక్షణ కార్యక్రమం**

జగిత్యాల టౌన్, మే 28,(ప్రజాజ్యోతి) జగిత్యాల జిల్లాలోని ఓల్డ్ హై స్కూల్లో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.రెండవ రోజున ముఖ్య అతిథిగా జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ విచ్చేసి రఘు చందర్ డిఎస్పి ఫోక్సో చట్టం గురించి సైబర్ నేరాల గురించి



అవగాహన కల్పించారు.డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మీరు విద్యార్థులను చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచాలని, మత్తు పదార్థాల బారిన పడకుండా విద్యార్థులను సరైన మార్గదర్శనం చేయాలని, సైబర్ నేరాల గురించి చక్కగా వివరించారు. ఎవరైనా మత్తు పానీయాలకు అలవాటు పడితే వారి వారి తల్లిదండ్రులకు తెలిపి అవగాహన కల్పించి అవగాహన కల్పించి చేయాలని సరైన మార్గంలో ఉంచి వారికి తెలియ చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా విద్యాధికారి కె రాము సైబర్ నేరాలకు సంబంధించిన విషయాలపై ఉపాధ్యాయులకు లోతైన అవగాహన కల్పించాలని రిసోర్స్ పర్సన్ లైన శ్రీనివాస్ రావు చంద్రశేఖర్ రాజ్ కుమార్ జగదీశ్వర్ కృష్ణ సాయి లకు సూచించారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం

చొప్పదండి, మే 28(ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం రాగంపేట గ్రామం లో అతి



నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ ఎల్లయ్యఅనారోగ్యంతో ఇటీవల మరణించారు.ఈ నిరుపేద కుటుంబానికి తనవంతు గా రాగంపేటకు చెందిన పేరం కిషన్ (క్రిష్ణ) తల్లిదండ్రులు కీ.శే. పేరం గంగమ్మ ,పేరం-బక్కయ్య భార్య కీ.శే. పేరం విజయలక్ష్మి జ్ఞాపకార్ధం కుమారుడు-కోడలు పేరం సురేందర్ -సౌజన్య ఎల్లయ్య కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్నిచాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత -రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 20 నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అమానుల్లా,సల్లావుద్దీన్,దీకొండ ప్రభాకర్, సాగర్, మారుతి,రాజు,శంకర్,నాంపెల్లి, లచ్చయ్య,రాజయ్య,బండ సత్తయ్య, కూటికలఅంజయ్య, గసికంటి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ఆధ్యుడు నందమూరి ఎమ్మెల్యే మట్టా రాగమయి

### ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.

సత్తుపల్లి మే28(ప్రజా జ్యోతి)

మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయనకు పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు సంక్షేమ పథకాల ఆధ్యుడు అని,ఎన్నో చలనచిత్రాల్లో నటించిన ఘనత ఆయనకే దక్కిందని, పార్టీ పెట్టాలని నిరుపేదలకు సేవలు



చేయాలని,తలంపుతో 9 నెలల్లోనే పార్టీ స్థాపించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నిరుపేదలు ఆహారం కోసం తల్లడిల్లితుంటే కేవలం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని పెట్టి నిరుపేదలను ఆకలిని ఆదుకున్నాడని, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వ్యవస్థ,రోడ్లు, విద్య, ఆరోగ్యం పై ఎక్కువ శ్రద్ధ పెట్టేవారని, చౌక మద్యాన్ని నిషేధించి,నిరుపేదల ప్రాణాలను కాపాడినారని తెలియజేశారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తాలూకాలు తీసివేసి, మండల వ్యవస్థను అభివృద్ధి చేసి,మండలానికి ఒక తాసిల్దారుగా నియమించి సమస్యలు పరిష్కరించే విధంగా ఏర్పాటు చేశారన్నారు. గ్రామాల్లో ప్రజలకు రక్షణ వ్యవస్థగా పోలీసు వ్యవస్థను రూపొందించి, గ్రామంలో ఉన్న అందరికీ రక్షణను ఏర్పాటు చేశారు అని తెలియజేశారు. 1982 మార్చ్ 29న తెలుగుదేశం పార్టీ స్థాపించి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, చారి,రామారావు,గఫార్, వినుకొండ కృష్ణ,విరివాడ నాగభూషణం,రఫీ,యూనిస్, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, కొప్పుల నరేందర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభిమానులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొన్నారు.

## స్వీట్స్,రాగిజావ షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి మే28(ప్రజా జ్యోతి)

పట్టణంలోని పాత సెంటర్లో స్వాతి స్వీట్స్ అండ్ బేకరీ, బస్టాండ్ ప్రాంతంలోని తిరుమల రాగిజావ షాపులను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ





ప్రజలకు మెరుగైన, క్వాలిటీ గల తినుబండారాలను అందించడం వలన వ్యాపారం ఎంత అభివృద్ధి చెందుతుందని, యువత స్వతంత్రంగా నిలబడేందుకు వ్యాపారం చేసుకోవడం అభినందనీయమని, ఉద్యోగాలపైన ఆధారపడకుండా చిన్న చిన్న వ్యాపారాలు,తక్కువ పెట్టుబడి తోటి అలాంటి ఆలోచనలు రావడం అభినందనీయమని వారిని అభినందించారు. యువత భవిష్యత్తు కోసం ఆలోచనలు చేసుకోవాలని, చెడు మార్గాలు వదిలేసి జీవితాన్ని ఎలా మలుచుకోవాలని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, మదర్ తెరిసా కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, గాదె చెన్నారావు,కమల్ పాషా, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సునావత్ గణేష్, దారపనేని నారాయణ, సామేలు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, మధు, తోట సుజల రాణి,కంటే నాగలక్ష్మి,తదితరులు ఉన్నారు.

## ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే దీపాలు

### ఎంపీడీవో చంద్రశేఖర్

కల్లూరు మే28(ప్రజా జ్యోతి)

ఆడపిల్ల పుట్టింది అంటే ఇంటికి వెలుగని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పేరువంచ సెక్టార్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించిన మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం ఆడపిల్లకు జన్మనిచ్చిన బాలింత గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను సన్మానిస్తు న్నామన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏ సి డి పి ఓ రత్నమ్మ అధ్యక్షతన కల్లూరు మండల పరిధిలోని కప్పల బంధం గ్రామంలో ఆడపిల్లకు జన్మనిచ్చిన పెనుగొండ వనజ, తిరుపతిరావు దంపతుల గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్ బాక్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల విషయంలో వివక్షత లేకుండా ఉండాలని, అన్ని రంగాలలో ఆడపిల్లలను పెంచాలని, వారిపై మమకారం పెంచేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామారావు, అంగన్వాడీ టీచర్లు హెలీనా, భారతి, భవాని, ఆశా వర్కర్లు కాటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి: డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

### ఆలయ అభివృద్ధి కోసం 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలు మంజూరు

### స్వామి ఆశీస్సులతో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు

### ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి



పనులు సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగా నంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజల ఆరాధ్య దైవంగా శ్రీ యోగా నంద లక్ష్మీ నరసింహ స్వామిని కొలుస్తున్నారని తెలిపారు. దేవాలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని దేవాలయంలో నిత్య పూజ నిమిత్తం ఉంచి కళ్యాణ సమయంలో తీసుకొని వచ్చేవారని డిప్యూటీ సీఎం తెలిపారు. శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదంతో తన ఎన్నికల ప్రచారం ప్రారంభమయిందని, ఆ స్వామి వారి ఆశీస్సులతో నేడు ఆలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. దేవాలయంకు కేటాయించిన అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఆలయ పునర్నిర్మాణ పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి కావాలని, స్వామి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రార్థిస్తూ యాగం నిర్వహించామని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వర్షాభావ పరిస్థితులు ఉ న్నాయని తెలంగాణ అధికారులు కొంత ఆందోళన చెందినప్పటికీ, దేవుని కార్యక్రమానికి ఆటంకాలు ఆ స్వామి తొలగిస్తారని భావించామని, అదే విధంగా నేడు వర్షం లేదని అన్నారు. రాష్ట్ర



వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో బుతుపవనాలు ముందస్తుగా వచ్చాయని తెలిపారు. ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రజాశీకాబద్దంగా చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, 22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 12 వేల 500 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు చేపట్టామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా 12 వేల రూపాయలు పెంచి అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద కూలీలకు 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి :

ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బుగ్గవాగు బ్రిడ్జి వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్ అన్నారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి, మండల వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి తెలుగు ప్రజల్లో



చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలనే సంకల్పమే ఎన్టీఆర్ ది అన్నారు. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదని, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాలుమల బాలకృష్ణ దేశావత్ శ్రీహరి, సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, కారు నరసన్న, అయ్యోరి నాగరాజు, సల్మాన్ రాజ్, దగ్గల లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ యుగపురుషుడు ఎన్టీఆర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### తెదేపా జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు..

తల్లాడ(ఏన్కూరు), మే 28 (ప్రజా జ్యోతి న్యూస్):

రాజకీయాల్లోనూ, నటనలోనూ మానవతా దృక్పథంలోనూ ప్రతి ఒక్కరూ మహోన్నత స్వర్గీయ నందమూరి తారక రామారావును స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ





జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు పిలుపునిచ్చారు. బుధవారం ఏన్కూరు లో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అప్పారావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెదేపా పార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ గెలుపొందారని గుర్తు చేశారు. అన్ని రంగాల్లోనూ ఆ మహానుభావుడు రాణించారని, రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు మేలు చేసే పథకాలు అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్, కొమ్ము శంకరయ్య, కృష్ణయ్య, పరుచూరి శ్రీను, అశోక్ తెదేపా నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిక్రూట్మెంట్ సెల్ నందు రోస్టర్ రిజిస్టర్ తనిఖీ

### సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్

### సింగరేణి ఎస్టి అసోసియేషన్ సంక్షేమ సంఘ బృందం

కొత్తగూడెం సింగరేణి, మే 28, ప్రజాజ్యోతి :

సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్మెంట్ సెల్ లో సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, వారి



సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు. సింగరేణి సంస్థ లో ఖాళీగా ఉన్న పోస్టులను అంతర్గత, ఎక్స్టర్నల్ పద్ధతిలో భర్తీ కొరకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను బుధవారం తనిఖీ చేశారు. జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ వెల్ఫేర్ నికోలస్ మాట్లాడుతూ సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, వారి సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్ %c% ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీ.ఎం కృష్ణయ్య, జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ వెల్ఫేర్ నికోలస్ , ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.వంతులు, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్ కె . హతి రామ్, కొర్పొరేట్ ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రాంబాబు, కార్పొరేట్ సెక్రటరి బి. రాంసింగ్, రిక్రూట్మెంట్ సెల్ అధికారులు డిజిఎం (పర్సనల్) పి. వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కె .ప్రకాశ రావు, డి.వై.పిఎం డి.నాగేశ్వర రావు , పిఓఎ సిహెచ్ వెంకట రమణ, రిక్రూట్మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై జీఎం షాలేం రాజును కలిసిన ఐఎన్ టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

కొత్తగూడెం సింగరేణి, మే 28, ప్రజాజ్యోతి :

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజ్ ను ఐఎన్ టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ కలిసి రిప్రజెంటేషన్ ను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఈ నెల 14.5.2025న కేజీఎం ఏరియా లో గ్రెర్రాజుగు కార్మికులకు రుద్రంపూర్ ఆర్ సి ఓ క్లబ్ లో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఆ కౌన్సిలింగ్ లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారు, వివిధ రకాల ఆపరేషన్ లు జరిగి డ్యూటీలు చేయలేని ఉద్యోగులు మెడికల్ రిపోర్ట్ లను అధికారులకు చూపించారు. ఆ కౌన్సిలింగ్ హాజరైన డాక్టర్ కూడా ఆ మెడికల్ రిపోర్ట్ పరిశీలించారు. తీవ్రమైన వ్యాధులు, ఆపరేషన్ లు అయిన ఉద్యోగులు డ్యూటీలు చేయలేకపోతున్నారు. తద్వారా ఉద్యోగ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడు తున్నట్లు పేర్కొన్నారు. కనుక వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి సర్వీస్ తో నిమిత్తం లేకుండా మెయిన్ హాస్పిటల్ కు పంపించి వారిని అన్ఫిట్ చేసేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని జీఎం ని కోరారు. ఈ విషయంలో జీఎం స్పందిస్తూ సరైన మెడికల్ రిపోర్ట్ ఉన్నవారికి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో చిలక రాజయ్య, పోశం శ్రీనివాస్, కల్లుల శ్రీనివాస్, సీతారాం, సాగర్, మల్లికార్జున్, భూపాషా, క్రాంతి, మూర్తి, గుత్తుల రవి, వెంకట్రామ్, ప్రశాంత్ రాము, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్న ఏఐటియుసి

ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి :

ఇల్లందు ఏరియాలో కార్మికుల సమస్యలను గుర్తింపు సంఘంగా ఏఐటియుసి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, దానికి యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తుందని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం ప్రతి నెల జీఎం కార్యాలయంలో నిర్వహించే నిర్మాణాత్మక సమావేశంలో వివరాలు వెల్లడించారు. కేటిసిలో యార్డింగ్ చెస్తున్న ఎక్స్ప్లోజివ్ క్యారియర్ ప్రమోషన్ ఇవ్వాలని, కేటిసి పిట్-1 ఏరియాలో కార్మికుల సౌకర్యం



వెహికల్ షెడ్ ఏర్పాటు చేయాలని, ఫిట్టర్స్ రూమ్ ల్యాంప్ రూమ్ పై కప్పు రేకులు మార్చాలని, రిడిప్లాయ్మెంట్, ట్రాన్స్ఫర్ పై వివరణ ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా 24 సివిల్ ఏరియా రిజర్వాయర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్ నిర్మించాలని, బోర్ వెల్స్ వద్ద పంపు ఆపరేటర్లకు ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం వాసు సబ్ స్టేషన్ నందు ఉంటున్నారని, అక్కడ పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారని పేర్కొన్నారు. అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ లలో హార్ట్ కు సంబంధించిన ప్రత్యేక మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ను ఫస్ట్ ఎయిడ్ రూమ్ లో అందుబాటులో ఉంచాలని, కాలనీలో అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని, విద్యుత్ కోత వల్ల వైట్ షిఫ్ట్ విధులు ముగించుకొని విశ్రాంతి తీసుకునే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, జేకేసిసి, కేటిసి, డిపార్ట్మెంట్ సేఫ్టీ కమిటీలను ఇతర ఏరియాకు విజిట్ చేయించడం వల్ల అక్కడ సేఫ్టీ పై అవగాహన ఏర్పడుతుందని సూచించామన్నారు. ఇల్లందు ఏరియా అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ లలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు డ్రెస్, డ్రెస్సింగ్ రూమ్స్, టూల్ బాక్స్ లు ఏర్పాటు చేయాలని, ఎస్ అండ్ పీసీ ఆఫీస్ లో డ్రింకింగ్ వాటర్ కూలర్ ను ఏర్పాటు చేయాలని, ఎస్-1 షేడ్ విధానాన్ని సక్రమంగా అమలు చేసి అందరికీ సమానంగా షేడ్ సౌకర్యం కల్పించాలని, జేకే5 ఓసి ఏర్పాటు సమయంలో నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఇతర పరిహారాలు ఇచ్చినట్లుగా ప్రస్తుత నూతన ఓసి పూసపల్లి నిర్వాసితులకు కూడా అన్ని వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

# వార్డ్ లలో పారిశుధ్య నిర్వహణ సమర్థంగా నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ మే 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )
వర్షాకాలంలో పట్టణం పరిశుభ్రత గా ఉంచేలా వార్డ్ అధికారులు వార్డ్ లలో పారిశుధ్య నిర్వహణ సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డు అధికారులకు ఏర్పాటు చేసిన దిశానిర్దేశం కార్యక్రమ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ వార్డు అధికారులు ప్రభుత్వ పథకాల అమలులో వారి వార్డులలో వారిదే కీలక పాత్ర అని ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డులు వంటివి వార్డులలో వార్డు అధికారులే పరిశీలించాలని. ప్రతి రోజు ఉదయమే మీ వార్డు కు చేరుకుని చెత్త సేకరించడానికి సిబ్బంది వస్తున్నారో లేదో గుర్తించాలని, తడి, పొడి చెత్త వేరుగా సేకరిస్తున్నారా, ప్రజలు చెత్తను లో వేరు చేసి ఇస్తున్నారా లేదా పది ఇండ్ల లోని వారికి అడిగి తెలుసుకుని వారి వివరాలు రాసుకోవాలని. చెత్త సేకరించే వారు రానట్లయితే పై అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఖాళీ స్థలం లో చెత్త ఉంటే ఆ స్థలం వారి వివరాలు పక్కా ఇంటి వారి ద్వారా తెలుసుకుని ఆ స్థలాన్ని శుభ్రం చేసుకుని, బౌండరీలు నిర్మించుకోవాలని లేదా పెనాల్టీ కట్టాల్సి వస్తుందని వారికి తెలియజేయాలని. కాలువలను ఎప్పుడూ శుభ్రం చేస్తున్నది, ఎంత మంది కాలువలు శుభ్రం






చేయడానికి వస్తున్నారు వంటివి పరిశీలించాలని. ఎవరైనా సిబ్బంది రాకుంటే జవాన్ కు తెలియజేయాలని లేదా పై అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. వార్డులలో త్రాగునీరు ఎన్ని రోజులకు, ఎప్పుడెప్పుడు వస్తుందో లైన్ మెన్ ద్వారా తెలుసుకోవాలని, ఒక పది ఇండ్లలోని వారిని త్రాగునీరు గురించి అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇప్పుడు వచ్చే వర్ష కాలంలో కాలువలో మురికి అలాగే ఉండకుండా తీసేలా చర్యలు తీసుకోవాలని, వార్డులలో దోమల నివారించేందుకు ఫాగింగ్ మిషన్ లను సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్లపై, కాలువలలో చాలా చోట్ల చెత్త, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలతో నిండి ఉంటున్నాయని, వాటిని శుభ్రం చేసేలా వార్డు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని. నాళాల్లో చెత్త చేరకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని. కూలడానికి ఉన్న పాత ఇండ్లు, పాఠశాలలను గుర్తించి వారిని కమ్యూనిటీ సెంటర్లలో ఉంచాలని. విధి లైట్లు పని చేస్తున్నాయో లేదో పరిశీలించి సంబంధిత అధికారులకు వార్డు అధికారులు తెలియజేయాలని అన్నారు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఎవరైనా నిర్మాణాలు చేస్తున్నట్లయితే వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. వార్డులలో ఎవరైనా కొత్తగా ఇల్లు కట్టుకుంటున్నట్లయితే వారికి ముందు వైపు కొంత భాగం వదిలి కట్టుకోవాలని తెలుపాలని, అగ్ని ప్రమాదాలు వంటివి జరిగినప్పుడు ఇంటి చుట్టూ తిరిగేలా, అంబులెన్సు సిబ్బంది మనుషులను అంబులెన్స్ లో తరలించేందుకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆ విధంగా నిర్మాణాలు చేపట్టాలని అవగాహన కలిగించాలని కలెక్టర్ వార్డు అధికారులకు సూచించారు. ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వంటివి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు వార్డులలో మున్సిపల్ పార్కులు వుంటే వాటిని అప్పుడప్పుడు తనిఖీ చేయాలని, పార్క్ పచ్చగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పార్కును ఎవరు ఆక్రమించిన వార్డు అధికారులు పై అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. వార్డు లలో ఎంత మందికి త్రాగునీరు నల్ల కనెక్షన్ లేదో తెలుసుకోవాలని. ప్రతి వార్డు అధికారులకు వారి వార్డులో ఒక ఆఫీస్ వార్డు అధికారి కార్యాలయం వార్డు నంబర్ ఉండే బోర్డును ఏర్పాటు చేసి అందులో ఒక టేబుల్, కుర్చీలు, రిజిస్టర్లు, ఇతర సామాన్లు పెట్టుకొనుటకు బీరువా ఏర్పాటు చేయాలని కమిషనర్లకు తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా వచ్చిన వంద రోజుల యాక్షన్ ప్లాన్ ను అందరూ అధికారులు వంద శాతం అమలుచేయాలని కలెక్టర్ అన్నారు. ఫ్రైడే డ్రై డే వంటి కార్యక్రమాలను నిర్వహించాలని, వార్డు అధికారి వారి వార్డు కు వెళితే వార్డు లోని ప్రజలు వార్డు అధికారి అని గుర్తుపట్టాలని ఆ విధంగా ప్రతి రోజు పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్ నగర పాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జడ్చర్ల, మున్సిపల్ కమిషనర్ భూత్పూర్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, వార్డు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబ్ నగర్ మే 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసి కాటా వేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నవాబ్ పేట్ మండలంలో పర్యటించారు. మండలం లో గురుకుంట గ్రామం ఐ.కె.పి, ద్వారా ఏర్పాటు చేసిన ధ్యాన్యం కొనుగోలు కేంద్రం ను, ప్రాథమిక వ్యవసాయ సంఘం ద్వారా (పి.ఎ.సి.ఎస్) కొల్లూరు గ్రామం లో ఏర్పాటు చేసిన వరి



ధాన్యం కొనుగోలు కేంద్రం ల ను కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారు. గురుకుంట గ్రామం ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ, నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం ను త్వరగా కొనుగోలు కేంద్రంకు టాగ్ చేసిన రైస్ మిల్లకు రవాణా చేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం పరిమాణం, రవాణా గురించి తెలుసుకున్నారు కొనుగోలు కేంద్రంలో సరిపడా టార్పాలిన్స్, గన్ని సంచులు, అందుబాటులో ఉంచుకోవాలని, సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. తర్వాత ప్రాథమిక వ్యవసాయ సంఘం (పి.ఎ.సి.ఎస్) కొల్లూరు గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను తనిఖీ చేశారు కేంద్రంలో ధాన్యం లోడ్ చేసిన లారీలను పరిశీలించారు రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.

## జర్నలిస్ట్ ల దిక్సూచి కలం వీరుడు సురవరం

**- నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నించిన ధైర్యశాలి**

**- సురవరం కు నివాళులర్పించిన టియుడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు**

వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):
సురవరం ప్రతాప రెడ్డి జీవితం జర్నలిస్ట్ లకు దిక్సూచి లాంటిదని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతిని పురస్కరించుకొని బుధవారం టియుడబ్ల్యూజే (ఐజెయూ) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు ప్రక్కన ఉన్న ఆయన విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐ జే యూ నాయకులు కొంతం ప్రశాంత్, శ్రీనివాస్ రావు, డి. మాధవరావు బి.రాజు, బి. విజయ్, తైలం అరుణ్ రాజ్ లు మాట్లాడుతూ గోలకొండ



పత్రికను స్థాపించి నిజాం నిరంకుశత్వాన్ని ప్రజలకు తెలియ జేసిన ధైర్యశాలి, కలం వీరుడు సురవరం అని కొనియాడారు. జాగీరుదారుల దోపిడీ, భూస్వాముల ఆధిపత్యం, హింస, దుర్భరదారిద్ర్యం, క్రూరమయిన శిక్షలు, బానిసత్వం, నిర్బంద వసూళ్లు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సంకెళ్లు ఇవీ, ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు ఆనవాళ్లని అన్నారు. అటువంటి విపత్కర పరిస్థితుల్లో నిద్రాణమైన తెలుగుజాతిని తట్టి లేపేందుకు ఉవ్వెత్తున ఎగసిన కలం కెరటం సురవరం ప్రతాపరెడ్డి అని చెప్పారు. తన రచనా శక్తితో, కార్యదీక్షతో ప్రధానంగా తెలంగాణా ప్రజల్ని జాగృత పరిచి తెలుగు సంస్కృతిని ప్రపంచానికే చాటిన మహనీయుడని అన్నారు. నిస్వార్థ రాజకీయ నాయకుడిగా, పలు సంస్థల స్థాపకుడిగా, సారస్వత భగీరథుడిగా సురవరం చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. మహిళా విద్య కోసం, బీసీ హాస్టల్ ల ఏర్పాటులో దళిత చైతన్యానికి కీలకంగా వ్యవహరించారని అన్నారు. 1952లో వనపర్తి తొలి శాసన సభ్యునిగా ఎన్నికై వనపర్తి కీర్తిని నలు దిశలా వ్యాపింప జేశాడని అన్నారు. సురవరం జీవితాన్ని జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జే(ఐజేయు) పట్టణ ప్రధాన కార్యదర్శి మన్యం, నర్సింహా రాజు, దాచ హరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం




ఇల్లెందు, మే 28, ప్రజాజ్యోతి :
వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను నేడు ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ రాం ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 3 ఆటోలు, 2 కార్లు, 9 ద్విచక్ర వాహనాలు వేలంలో ఉన్నట్టు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చని, తప్పనిసరిగా ఆధార్ కార్డు, పాన్ కార్డు తీసుకోని రావాలని సూచించారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు

ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి :
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు బుధవారం జిఎం కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ





పోటిలలో గెలుపొందిన విజేతలకు జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయి స్వరూప్, సేవాసమితి కమ్యూనికేషన్ కో- అర్దినేటర్లు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## నీటితో కుంటను తలపిస్తున్న వైనం

నంగునూరు( ప్రజా జ్యోతి)
జాతీయ రహదారుల నిర్వహణ శాఖ, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖల మధ్య సమన్వయం ప్రయాణీకుల పాలిట శాపంగా మారింది. దీంతో సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారి నుంచి ముంద్రాయి వద్ద రహదారులు, భవనాల శాఖ రహదారి వైపు వెళ్ళే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాలలోకి వెళితే... సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు సాగుతున్నాయి. నంగునూరు మండల భాగంగా నంగునూరు మండలం ముంద్రాయి గ్రామ ప్రధాన చౌరస్తా వద్ద విస్తరణ పనులు పూర్తయ్యాయి. సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారి పై ముంద్రాయి చౌరస్తా నుంచి అటు ముంద్రాయి గ్రామంలోకి, ఇటు వెంకటాపూర్, నర్మెట, అంక్షాపూర్, నాగరాజు పల్లి, జాలపల్లి మీదుగా దూల్మిట్టకు, మరో వైపు కొనాయిపల్లి, వెల్కటూర్ వైపు వెళ్ళే రహదారులు ఉంటాయి. విస్తరణలో భాగంగా జాతీయ రహదారిని తవ్వడంతో ఈ రహదారులతో కలిసే చోట గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలను తొలగించక పోవడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తోంది. గుంత నిండా నీరు నిలవడంతో కుంటను తలపిస్తోంది. ఇక్కడి నుండి ధూల్మిమిట్ట మండల కేంద్రం తోపాటు జాలపల్లి, ఖాతా,నాగరాజు పల్లి, అంక్షాపూర్, ఖానాపూర్, మైసంపల్లి, నర్మెట్ట,అప్పలాయ చెరువు, తిమ్మాయపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు వారి వాహనాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇరు వైపుల రహదారులు ఎత్తు పల్లాలతో ఉండడం దీనికి తోడు వర్షం పడుతున్న సమయంలో బండ్లు జారడంతో పడిపోతున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం పట్టింపు లేకుండా వ్యహరిస్తోంది. వర్షాకాలం ప్రారంభంలోనే రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రోజుల్లో వర్షాలు ఎక్కువై మరింత అవస్థలు పడాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరు శాఖల ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై రహదారులు, భవనాల శాఖ, ఏఈ తో పాటు జాతీయ రహదారుల నిర్వహణ ఏఈ వివరణ కోరగా ముంద్రాయి వద్ద గుంతల మాయమైన రహదారి తమ శాఖల పరిధిలోకి రాదని



పేర్కొనడం విశేషం. జాతీయ రహదారుల నిర్వహణ శాఖ వారే మరమ్మతు పనులు చేయాలని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ అధికారులు, రాష్ట్ర రహదారులు భవనాల శాఖ వారే చేయాలని జాతీయ రహదారుల నిర్వహణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం మీద రెండు శాఖల అధికారుల వైఖరి ప్రయాణీకుల పాలిట శాపంగా మారింది

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం : సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ

సిద్దిపేట( ప్రజా జ్యోతి )
సిద్దిపేట నియోజకవర్గం అర్బన్ మండలం నుండి నారాయణ రావు మండలం నుండి 200 మంది బి ఆర్ స్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ



తీర్థం పుచ్చుకొన్నారు,. ఈ రోజు వారికి సిద్దిపేట నియోజకవర్గ క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గ ఇంచార్జి హరి కృష్ణ సాధారంగా ఆహ్వానిస్తూ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా లు కప్పీ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెపుడుతున్న సంక్షేమ పథకాలు చూసి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గ్రామాల లో చేస్తున్న అభివృద్ధి చూసి రేవంత్ అన్న ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలన ను ఆకర్షతులయి కాంగ్రెస్ పార్టీ లోకి అధిక సంఖ్య లో చేరుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల ల లోకి తీసుక పోవాలని అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలనీ కోరారు, ఈ కార్యక్రమం లో నారాయణ రావు పేట మండలం గోపుల పూర్ గ్రామం నుండి 50 మంది బి ఆర్ స్ కార్యకర్తలు డీసీసీ ఉపాధ్యక్షులు మంద పాండు, బాబీష్, గ్రామ అధ్యక్షులు దేవయ్య ఆధ్వర్యంలో చేరారు, అలాగే అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామం నుండి బొగ్గులోని బండ నుండి 150 మంది బి ఆర్ స్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి మిట్టపల్లి గ్రామ అధ్యక్షులు బత్తిని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో చేరారు. చేరిన వారిలో గోపులా పూర్ గ్రామం నుండి సిలాపురం అంజయ్య సిలాపురం శీను రెబ్బల దేవయ్య నరేందర్ శీను పరస దేవయ్య మల్లయ్య ఎలుక పల్లి జైపాల్ ఎల్లయ్య సుప్పరి సుధాకర్ బోయిని రాజు యాట యాదయ్య బచ్చపల్లి రాములు జనగాం అంజనేయులు ధరణి రాజు మల్లేశం పర్వతం రమేష్ చిన్న రమేష్ ఏదుల నరేష్ యాదయ్య అరవింద్ కార్తీక్ నవీన్ మిట్టపల్లి గ్రామం నుండి రాకేష్, అఖిల్ శ్రీధర్, భాస్కర్ అనీల్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండ

రాయపోల్ మే 28 ప్రజా జ్యోతి
నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కును దౌల్తాబాద్ మండలపరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన జనగామ భూదయ్యకు 1,75,000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా హాస్పిటల్లో తీసుకున్న వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు యాదవ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, బిఆర్ఎస్ ఉప అధ్యక్షులు వెంకటయ్య, దౌల్తాబాద్ వికలాంగుల అధ్యక్షులు నర్సింలు, లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహా, నారాయణ, బోటుకు సత్తయ్య, రమేష్, ప్రభాకర్, భాస్కర్, వెంకటయ్య, సురేందర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## చేర్యాల కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రాక

చేర్యాల,మే28( ప్రజాజ్యోతి ):
భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి రేపు చేర్యాల కు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. చేర్యాల పట్టణంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన అనంతరం ఆకునూరు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు

## గడ్డిమందు తాగి వివాహిత మృతి

తొగుట మే28( ప్రజా జ్యోతి):
పురుగుల మందు తాగి విహాయిత మృతి చెందిన సంఘటన తోట మండలం పెద్ద మాసాన్ పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.



స్థానికుల వివరాల ప్రకారం ఇంద్రనగర్ కు చెందిన నర్ర మౌనిక (25) నెల రోజుల క్రితం పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత మూడేళ్ల క్రితం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాలకు చెందిన శ్రీకాంత్ తో వివాహం జరిగింది. కొంతకాలంగా బాగానే ఉన్నా కుటుంబంలో అనంతరం కుటుంబ కలహాలు మొదలయ్యాయి. దీంతో తీవ్ర స్థాపనకు చెందిన మౌనిక గత నెల 29న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాది. అనంతరం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసున్నామని పోలీసులు తెలిపారు.

## మదన్ లాల్ మృతికి ఎమ్మెల్యే కోరం, మడత నివాళులు

ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి :
వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మృతదేహానికి బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ లు వేర్వేరుగా



పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదన్ లాల్ మృతి చాలా బాధకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మదన్ లాల్ అంతక్రియల్లో పాల్గొన్నారు.

## సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉంచాలి..

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్..

ఎల్లారెడ్డిపేట (ప్రజాజ్యోతి) మే 28.
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలని ఎల్లారెడ్డిపేట మండల తహసిల్దార్ సుజాతకు బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గతంలో సామాన్యులకు 1500 నుండి 1800 వరకు ఇసుక దొరికేదని ఇప్పుడు ఇసుకపై ఆంక్షలు విధించడంతో 3500 నుండి 5000 రూపాయల వరకు ఇసుక దళారులు




అమ్ముకుంటున్నారని దీంతో సామాన్యులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని కొండ రమేష్ గౌడ్ ఆరోపించారు. వెంటనే మండల తహసీల్దార్ స్పందించి సామాన్యులకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.. అలాగే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని కోరారు. వెంకటాపూర్, పదిర, నారాయణపూర్ గ్రామాలలో ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రభుత్వం మరియు అధికారులు స్పందించకపోతే లబ్ధిదారులతో ఆందోళన చేస్తామని హెచ్చరిక చేశారు.

## వడ్ల కొనుగోలులో ఆలస్యం.. మందు డబ్బాలతో రైతులు రోడ్డుపై నిరసన.

### వెంకట్రావుపేట గ్రామ రైతులు నిమ్మపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుపై బైఠాయించి మందు డబ్బాలతో నిరసన.

కోనరావుపేట.మే.28(ప్రజాజ్యోతి): మండలం వెంకట్రావుపేట గ్రామంలో వడ్ల కొనుగోలులో ఆలస్యంతో రైతులు రోడ్డెక్కారు. నిమ్మపల్లి క్రాస్ రోడ్డు వద్ద రైతులు



రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ముప్పయి రోజులుగా కేంద్రాలలో ధాన్యం పోషమనీ ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నప్పటికీ ఇప్పటికీ వడ్లు కొనుగోలు చేయకపోవడంతో తాము నష్టాల్లో కూరుకుపోతున్నామని కొనుగోలు కేంద్రాల్లో పోసిన వడ్లు వర్షాలతో మొలకెత్తడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము తెచ్చిన ధాన్యం తడవడంతో నాణ్యత కోల్పోతుందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని వడ్లు తూకం వేసి కొనుగోలు వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం అధికారులు స్పందించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.నిరసనలో భాగంగా రైతులు చేతుల్లో మందు డబ్బాలతో రోడ్డుపై బైఠాయించి తమ నిరసన తెలిపారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని వారు డిమాండు చేశారు

## సిఐ బాధ్యతల స్వీకరణ

చొప్పదండి, మే28(ప్రజా జ్యోతి): చొప్పదండి పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్ గా ఏ. ప్రదీప్ కుమార్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. గంజాయి తదితర మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని అన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967